# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 2 జనవరి 2024 | 16 పేజీలు


## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ




2లో...



### అంబరాన్నంటిన
# నూతన సంవత్సర వేడుకలు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. ప్రజలు 2024కు స్వాగతం పలుకుతూ పాత సంవత్సరానికి గుడ్‌బై చెప్పారు. గ్రామ, పట్టణ వీధులన్నీ యువకుల సందడితో నిండిపోయాయి. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ నినాదాలు చేశారు. అర్ధరాత్రి ఒంటి గంట వరకు నూతన సంవత్సర వేడుకల్లో మునిగితేలారు. అర్ధరాత్రి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలికారు. గ్రామ వీధుల్లో హ్యాపీ న్యూ ఇయర్ అంటూ నినాదాలు చేస్తూ యువకులు సందడి చేశారు.

2 లో..

- ఉన్నత లక్ష్యాలతో కొత్త వసంతంలోకి అడుగు
- కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు

## రామగుండం పోలీస్ కమీషనరేట్‌లో..



2లో...

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి రెమా రాజేశ్వరీ పోలీసు అధికారులతో కలిసి కేక్ కట్ చేసి పంచారు. పోలీసు అధికారులకు, సిబ్బందికి ఈ సందర్భంగా సిపి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# మావోయిస్టుల కార్యకలాపాలపై.. పోలీసు ఉన్నతాధికారుల సమీక్ష

### - టార్గెట్‌లపై మావోల గురి..?



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ, మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు చెందిన సరిహద్దు జిల్లాల పోలీస్ ఉన్నతాధికారులతో రెండు రోజుల క్రితం రామగుండం పోలీస్ కమీషనరేట్‌లో కమీషనర్ రెమో రాజేశ్వరి సారథ్యంలో ప్రత్యేక పోలీస్ ఉన్నతాధికారుల సమీక్ష సమావేశం జరిగినట్లు తెలిసింది. మావోయిస్టులు ఉత్తర తెలంగాణ జిల్లాలలో వారి ఉనికిని మరో మారు చాటిచెప్పడానికి గతంలో జిల్లా కమిటీలు టార్గెట్ చేసిన వ్యక్తులపై గురిపెట్టి, హతమార్చడానికి మావోయిస్టులు చాపకింద నీరులాగా, వారి కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు పోలీస్ ఇంటలీజెన్స్ వర్గాలకు పక్కా సమాచారం అందింది.

2 లో..

## నూతన సంవత్సరం సందర్భంగా మూడింటిపై ప్రతిన పూనుదాం

- ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం-కరెంటును అదా చేద్దాం -ఆహారాన్ని వృధా కాకుండా చుద్దాం
- కరీంనగర్ జిల్లాను పరిశుభ్రంగా అందమైన జిల్లాగా తీర్చిదిద్దుతాం - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, ప్రభాతవార్త:** నూతన సంవత్సరం సందర్భంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తామని, కరెంటును ఆధా చేస్తామని, ఆహారం వృధా కాకుండా చూద్దామని, మూడింటిపై ప్రతిన పూనుదామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు, జిల్లా ప్రజలకు సూచించారు.



2లో...

# నూతన సంవత్సరం సందర్భంగా మూడింటిపై ప్రతిన పూనుదాం





మొదటి పేజి తురువాయి..

సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ఆంగ్ల సంవత్సరాది నూతన సంవత్సరం 2024 సందర్భంగా కలెక్టర్ ఆడిటోరియం, సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, రెవెన్యూ సంఘాలు, టీఎన్జీవోస్ ఉద్యోగ సంఘాలు, జిల్లా పాలన అధికారుకులకు, జిల్లా ప్రజలు కలెక్టర్‌కు శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కొత్త సంవత్సరంలో మనం మూడింటిపై ప్రతిన పూనుదామని అన్నారు. జిల్లాలో ప్లాస్టిక్ వినియోగం నిషేధించడంతోపాటు, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని ఇండ్లలో, కార్యాలయాల్లో, మార్కెట్‌లో తగ్గించాలని, అలాగే కరెంటును అదా చేద్దామని ఇండ్లలో, కార్యాలయాలలో, ఫ్యాన్స్, లైట్లు, ఏసీలు అవసరమైపోయిన తర్వాత మనమే వాటిని ఆఫ్ చేద్దామని, మనం తినే ఆహారం పరబ్రహ్మ స్వరూపమని, ఇలాంటి ఆహారాన్ని తినగలిగినంత మాత్రమే తిని మిగిలిన దానిని చాలా సులువుగా పడేయడం, వదిలిపెట్టడం చేస్తామని తెలిపారు. మనం తినే ఆహారాన్ని పడేయడానికి ఒక్క నిమిషం చాలు, కాని ఆ హారం మరొకరి కడుపు నింపుతుందని, పంట పండించడంలో నెలలు, సంవత్సరాలు కష్టం దాగుందని గుర్తించి మనం తినగలిగినంత ఆహారాన్ని మాత్రమే ప్లేట్‌లో తీసుకోవాలని అన్నారు. ఇలాంటి జిల్లాను మన ఇంటిలా శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత వహించాలని అన్నారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న కలెక్టర్ కార్యాలయాలతో పాటు, ఆఫీసర్ పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. నిత్యజీవితంలో మనిషికి పొదుపు ప్రధానంగా ఉండాలని, కార్యాలయాల్లో మనం లేని సమయంలో అనవసరంగా విద్యుత్‌ను వాడకుండా చూసుకోవాలని ఆమె తెలిపారు. జిల్లా అధికారులు ఎవరు కూడా ప్లాస్టిక్‌ను వినియోగించకూడదని, ప్లాస్టిక్ దూరంగా ఉండేలా ప్రతి ఒక్కరు ప్రతినబునాలని పిలుపునిచ్చారు. 2024 నూతన సంవత్సరంలో ఈ మూడు మార్పులను మన నుండే మొదలు పెట్టి మరికొంత మందికి మనం ఆదర్శంగా నిలవాలని, ఆ దిశగా అందరూ కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా అన్ని శాఖల అధికారులు కేక్‌లు, పూల బొకేలు కాకుండా చదువుకునే పిల్లల కొరకు పుస్తకాలు, పెన్నులు, పరీక్ష ప్యాడ్‌లు, చద్దర్‌లను జిల్లా కలెక్టర్‌కు అందజేయగా వీటిని ఓ కమిటీ ఏర్పాటు చేసి పాఠశాల పిల్లలకు, వారికి అందజేయవలసిందిగా కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్‌ఓ పవన్ కుమార్, కరీంనగర్ ఆర్‌డిఓ కె.మహేశ్వర్, జిల్లా ఆబ్కారి శాఖ అధికారి శ్రీనివాస్, ఎల్‌డిఎం ఆంజనేయులు, సిపిఓ కొమరయ్య, డిఏఓ శ్రీధర్, డిపిఆర్‌ఓ అబ్దుల్ కలీమ్, డిఈ కొండయ్య, జిల్లా వైద్యాధికారి లలితాదేవి, డిఆర్డిఓ శ్రీలత, మార్కెటింగ్ అధికారి పద్మావతి, డిడబ్ల్యూఓ సరస్వతి, డివైఎస్‌ఓ రాజు వీర్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల కార్యకలాపాలపై.. పోలీస్ ఉన్నతాధికారుల సమీక్ష

మొదటి పేజి తురువాయి..

ప్రస్తుత ఉత్తర తెలంగాణ జిల్లాలలో పరిస్థితులు హింసాత్మక సంఘటనలకు పాల్పడే అవకాశం ఉందన్న అంశాలపై పోలీస్ ఉన్నతాధికారుల బృందం చర్చించినట్లు తెలుస్తుంది. ఇటీవల తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఎలా నేరవేర్చాలో.. ప్రభుత్వ వైఖరిపై రాష్ట్ర మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పత్రికల ద్వారా పలు సూచనలు చేసిన విషయం విధితమే. కరీంనగర్, వరంగల్, అదిలాబాద్, ఉమ్మడి జిల్లాల పరిధిలో మావోయిస్టుల కార్యకలాపాలు చాపకింద నీరులాగా కొనసాగుతున్నట్లు పోలీస్ ఇంటలిజెన్స్ వర్గాలు ప్రభుత్వానికి నివేదికలు ఇచ్చినట్లు తెలుస్తుంది. రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, రాష్ట్ర పోలీస్ యంత్రాంగం రాష్ట్ర వ్యాప్తంగా అప్రమత్తమైంది. గతంలో మావోయిస్టు పార్టీని తుదముట్టించడానికి ఇనార్ఫర్‌గా పనిచేసిన వారిని ప్రజల ఆస్తులను అక్రమంగా దోచుకుంటున్న వారిపై మావోయిస్టులు గురిపెట్టినట్లు తెలుస్తుంది. మూడు రాష్ట్రాల పోలీస్ ఉన్నతాధికారులు రామగుండం పోలీస్ కమీషనరేట్‌లో మావోయిస్టుల కార్యకలాపాలను నిరోదించే దిశగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. పెద్దపల్లి, కరీంనగర్ జిల్లా పరిధిలో కొంత కాలంగా జరిగిన సంఘటనలపై మావోయిస్టు కార్యదర్శి కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్ ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తుంది. పలు ప్రాంతాలలో



మావోయిస్టుల టార్గెట్‌లను పోలీసులు అప్రమత్తం చేసినట్లు తెలియవచ్చింది. ఏదిఎమైనప్పటికి పార్లమెంట్ ఎన్నికల నాటికి మావోయిస్టులు వారి ఉనికి చాటుకునే చర్యలకు పాల్పడుతారనే అనుమానాలు పోలీస్ ఇంటలిజెన్స్ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి.

# ప్రతి అర్హునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

## ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**పెగడపల్లి - ప్రభాతవార్త :** ప్రతి అర్హునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆమలు చేస్తామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పట్టబద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. మండలంలోని బతికపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలు పక్కగా ఆమలు చేస్తామని అన్నారు. ప్రజాపాలన అభయహస్తం సభలను వినియోగించుకోవాలని కోరారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ప్రతి పేదవానికి లబ్ది చేకూరుందని, ప్రజలు మార్పు కోరారు దానికి అనుగణంగానే ప్రభుత్వ పాలన ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు నాయకులు కాదని సేవలకులని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ యాష్మిన్ బాషా, ఎంపీపీ గోలి శోభ సురేంధర్ రెడ్డి, జడ్పీటీసీ రాజేంధర్ రావు, సర్పంచ్ తాటిపర్తి శోభరాణి, ఎంపిడివో పుల్లయ్య, సర్పంచ్ ఇస్లావత్ రవి నాయక్, సుద్దపెల్లి ఎంపిటీసీ సభ్యులు సింగసాని విజయలక్ష్మి స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, తడగొండ రాజు, బండారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు చాట్ల విజయభాస్కర్, గోగూరి సతీష్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాయకులు ఒరుగల శ్రీనివాస్, ఆకుల విష్ణు, కడారి తిరుపతి, సింగసాని స్వామి, పూసాల తిరుపతి, చెట్ల కిషన్, బలరాం రెడ్డి, మురళి, తోట మల్లేశం, పురుషోత్తం అనీల్ గౌడ్, అంజయ్య, కొమురయ్య తదితరులు ఉన్నారు.



# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. 2024 నూతన సంవత్సరం సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలి వచ్చారు. భక్తుల రద్దీతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. పవిత్ర ధర్మగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి, తలనీలాలు నిలువెత్తు బంగారం, కోడె మొక్కులు చెల్లించుకొని, క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి మూడు గంటల సమయం పట్టింది. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు

మొదటి పేజి తురువాయి..

ఈ సంవత్సరం యువకులు పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొని కేకులు కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త లక్ష్యాలతో నూతన వసంతంలోకి అడుగిడారు. అనుకున్న లక్ష్యాలు విజయవంతంగా పూర్తి కావాలని కోరుకున్నారు. వేడుకల్లో పాల్గొని కేక్‌లు కట్ చేసి నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబంలో కొత్త కాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. యువత అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకుని జీవితంలో స్థిరపడేందుకు ఉన్నత లక్ష్యంతో యువత ముందుకు సాగుతుంది. కొత్త ప్రణాళికలతో యువత కొత్త సంవత్సరంలో అడుగిడి ఉన్నత లక్ష్యాలతో ఉత్సాహంతో ముందుకు సాగుతున్నారు. సరికొత్త ఆకాంక్షలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ నేటి యువత ముందుకు సాగుతుంది. ఏది ఏమైనప్పటికీ నూతన సంవత్సరంలో అనుకున్న పనులు సిద్ధించాలని, లక్ష్యాలను సాధించాలని ప్రతి ఒక్కరు ఆకాంక్షిస్తున్నారు.

# రామగుండం పోలీస్ కమీషనరేట్‌లో ..

పోలీసు అధికారులకు, సిబ్బందికి ఈ సందర్భంగా సిపి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడిచిన సంవత్సరం పోలీసు శాఖలో ఎన్నో నూతన ఒడవడికలను, ఆధునాతన సాంకేతికతను అందించడమే కాకుండా సిబ్బంది పూర్తి స్థాయి విధి నిర్వహణకు ఎంతో దోహద పడిందని అన్నారు. లా అండ్ ఆర్డర్ పోలీసు అధికారులకు నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలు చట్టపరిధిలో పరిష్కారం చేస్తూ ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉండే అవకాశం ఉంటుందని, బేసిక్ పోలీసింగ్ విధానాన్ని అవలంబిస్తూ ప్రజలకు మరింత చేరువ అవ్వాలని సూచించారు. ఈ నూతన సంవత్సరంలో కూడా అదే శైలిలో అధికకారులు, సిబ్బంది వ్యక్తిగత వృత్తిపరంగా నూతన లక్ష్యాలను నిర్దేశించుకొని పని చేయాలని అన్నారు. తరుచూ ఒత్తిడితో కూడిన పరిస్థితుల్లో పనితోపాటు ఆరోగ్యం విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గత సంవత్సరంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇన్సెండెంట్ ఫ్రీ ఎన్నికలు నిర్వహించడంలో కృషి చేసిన అధికారులను ప్రత్యేకంగా అభినందించి, క్యాష్ రివార్డులు అందించడం జరిగింది. అదేవిధంగా రాబోయే ఎన్నికలకు కూడా అధికారులు సిబ్బంది సన్నద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి సుధీర్ కేకన్, ఎఆర్ అడిషనల్ డిసిపి రియాజ్ హుల్ హాక్, ఎసిపిలు తులా శ్రీనివాస రావు, ఎడ్ల మహేష్, తిరుపతి రెడ్డి, సదయ్య, మోహన్, స్పెషల్ బ్రాంచి ఎసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఎసిపి నర్సింహులు, వెంకటేశ్వర్లు, ఎఆర్ ఎసిపిలు మల్లికార్జున్ సుందర్ రావు, పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని సిఐలు, ఎస్ఐలు, సిసి మనోజ్ కుమార్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం, సిబ్బంది తదితరులున్నారు.



# కాళేశ్వర ఆలయానికి పోటెత్తిన భక్తులు

-దర్శనానికి తప్పని తిప్పలు.. -దర్శన సమయాల్లో మార్పుతోనే తోపులాట..!

-ఆగ్రహం వ్యక్తం చేస్తున్న భక్తజనులు -అసౌకర్యం లేకుండా చూడాలని అధికారులను కోరుతున్న భక్తులు



**కాళేశ్వరం, జనవరి 1, ప్రభాతవార్త**

ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం భక్తులతో కిటకిటలాడింది. వరుసగా రెండు రోజులు సెలవులు రావడంతో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి త్రివేణి సంగమ గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.

**-దైవ దర్శనానికి తప్పని తిప్పలు..**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్ సౌకర్యం వల్ల కాళేశ్వర ఆలయానికి మహిళలు, విద్యార్థినీల భక్తుల రద్దీ ఎక్కువగానే ఉందని చెప్పాలి. సెలవు దినాల్లో రెండు రాష్ట్రాల నుండి మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ ప్రాంతాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో రావడంతో తరుచు దర్శనానికి ఇబ్బంది పడుతున్నామని భక్తులు వాపోతున్నారు. దర్శన సమయాల్లో మార్పు చేయడం వల్ల రద్దీ ఎక్కువగా ఏర్పడి దర్శన సమయానికి తోపులాట జరుగుతుందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా భక్తుల సౌకర్యార్థంను దృష్టిలో పెట్టుకొని ఆలయ అధికారులు స్పందించాలని భక్తులు కోరుతున్నారు.

## ఆలయ పున:నిర్మాణానికి విరాళం అందజేత



**కాటారం, జనవరి 1, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం పున:నిర్మాణానికి గారెపల్లి గ్రామానికి చెందిన రంగు నరహరి రూ.51,116/-ల నగదును విరాళంగా ఆలయ కమిటీ నిర్వాహకులకు సోమవారం అందజేశారు. ఈసందర్భంగా విరాళం అందించిన వారిని శాలువాతో ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా సన్మానింపజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు కొట్టె శంకరయ్య, గౌరోజు చిన్న రామన్న, చీమల రాజు, తోట వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు

**కాటారం, జనవరి 1, ప్రభాతవార్త**

యూత్ కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలను కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద నిర్వహించారు. బాణాసంచా కాలుస్తూ కేక్ కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగు నింపాలని, వారు అనుకున్న లక్ష్మాలను సాధించడంలో విజయం సాధించాలని, పాడిపంటలు సమృద్ధిగా పండి రైతుల ఇంట సిరులు పండాలని, కార్మిక కర్షక వ్యాపార వాణిజ్య వర్గాల వారు సుఖసంతోషాలతో, ఆయూరారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండాలని మనస్ఫూర్తిగా దేవుడిని వేడుకుంటున్నట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, శంకరాంపల్లి సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్, చీమల రాజు, పసుల మొగిలి, కొట్టె ప్రభాకర్, జాగరి రాజబాపు, మేడిపల్లి కిరణ్, శశి, తోటపల్లి సంపత్, జాడీ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన కాటారం సిఐ రంజిత్ రావు

**కాటారం, జనవరి 1, ప్రభాతవార్త**



నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరేకు కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు న్యూ ఇయర్ విషెస్ తెలిపారు. ఈసందర్భంగా ఎస్పీని మర్యాద పూర్వకంగా కలుసుకొని సిఐ పూలబోకేను అందజేశారు.

## కోటగుళ్లకు రూ.5వేలతో పూజా సామాగ్రి వితరణ



**గణపురం, జనవరి 1, ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లకు భూపాలపల్లి మండలం నేరేడుపల్లి గ్రామానికి చెందిన యంసాని రూపశ్రీ-రాజు దంపతులు సోమవారం స్వామి వారికి రూ.5వేలతో పూజా సామాగ్రిని అందజేశారు. ఈసందర్భంగా అర్చకులు నరేష్ రూపశ్రీ-రాజు దంపతులకు ఆశీర్వచనలు, తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి పూజాసామాగ్రిని అందజేసిన దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఈకార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నర్సింగ్ సూపరిండెంట్‌లు జయలక్ష్మి, స్వర్ణలత, హెడ్‌నర్స్ రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోషల్ మీడియా కన్వీనర్ హఫీజ్ జన్మదిన వేడుకలు

**గణపురం, జనవరి 1, ప్రభాతవార్త**



గణపురం మండలం బిఆర్‌ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ ఎస్‌కే ఆఫీజ్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేయిం, శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు, సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, ఎంపిటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రం తిరుపతి గౌడ్, ముదిరాజ్ నాయకులు బోయిని సాంభయ్య ముదిరాజ్, నాయకులు పబ్బ రవీందర్, అల్లం స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా న్యూ యర్ వేడుకలు

-వేడుకల్లో పాల్గొన్న ఎస్సై సాంభమూర్తి

**గణపురం, జనవరి 1, ప్రభాతవార్త**



మండలంలో నూతన సంవత్సర వేడుకలను మండలంలోని ప్రజలు ఆటపాటల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. రాత్రి 12గంటలకు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకొని నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలకేంద్రంలో ఎస్సై మచ్చ సాంభమూర్తి యువకులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మండల వ్యాప్తంగా ఎలాంటి అల్లర్లు లేకుండా న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఈవేడుకల్లో ఆవుల కిరణ్, తోట నవీన్, కొండపర్తి ప్రమోద్, దేవేందర్, పేర్ల, అఖిల్, ఆరెల్లి అభి వినోద్, రమేష్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో అయోధ్య అక్షింతలకు పూజలు

**కాటారం, జనవరి 1, ప్రభాతవార్త**



అయోధ్యపురి పట్టణంలో శ్రీరామ మందిరం నిర్మాణం సందర్భంగా అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అయోధ్య నుండి వచ్చిన లక్షింతలను, రామ మంఇదరం ఫోటోలను, తీర్థక్షేత్ర కరపత్రాలను విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు జంగ సమ్మయ్య, బిజేపి కాటారం మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో అక్షింతలు, రామమందిరం ఫోటో తీర్థక్షేత్ర కరపత్రములను పూజచేసి పలువురు భక్తులకు అందజేశారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఈనెల 15వ తేదీ వరకు ప్రతి ఇంటికి అక్షింతలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 22జనవరి2024 రోజున అయోధ్యలో శ్రీ బాల రాముల వారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న సమయంలో ఆరోజున ప్రతి ఇంట్లో దీపావళి పండుగలా జరుపుకొని సాయంత్రం సూర్యుడు అస్తమించిన తరువాత తమ ఇంటి ముందు కనీసం ఐదు దీపాలు వెలిగించాలని కోరారు. ఈకార్యక్రమంలో రామ భక్తులు, హనుమాన్ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ జ్ఞాపకార్థం జిలేబి పంపిణీ

**కాటారం, జనవరి 1, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లి మజీద్‌వాడలో సోమవారం సీనీయర్ జర్నలిస్ట్ వేముల శ్రీశైలం గౌడ్ జ్ఞాపకార్థం వారి సోదరుడు, సీనీయర్ పాత్రికేయులు వేముల రాజు జిలేబి పంపిణీ చేశారు. నూతన సంవత్సరంను పురస్కరించుకొని మజీద్ వాడ ప్రజలకు సోదరుని జ్ఞాపకార్థంగా జిలేబిని పంపిణీ చేయడం జరిగిందని వేముల రాజు తెలిపారు. ఈసందర్భంగా మజీద్‌వాడ ప్రజలు నూతన సంవత్సరం సందర్భంగా నోరు తీపిని చేపించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ వారిని అభినందించారు. ఈకార్యక్రమంలో మజీద్‌వాడ ప్రజలు,పాల్గొన్నారు.

# శ్రీవేంకటేశ్వరాలయంలో నమ్మళ్వార్ పరమ పదోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త





పట్టణంలోని శ్రీవేంకటేశ్వరాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం నమ్మళ్వార్ పరమ పదోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకా ర్చనలు చేట్టారు. నమ్మళ్వార్ పరమ పదోత్సవ కార్యక్రమంలో రెండవ రోజు ఆలయంలో తిరువాయిమోడి అను సందానం చేశారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు బీర్నంది లక్ష్మీనరసింహాచారి, నేరేళ్ల రామకృష్ణ శాస్త్రి, నేరేళ్ల శ్రీనాధశాస్త్రి, కలకుంట్ల నర్సింహమూర్తి, భక్తులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన టిఎన్జీవోలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష,అదనపు కలెక్టర్ బిఎస్ లతలను టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్,జిల్లా కార్యదర్శి నాగేంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో టిఎన్జీవోలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేసినారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ జగిత్యాల జిల్లాను ఈ సంవత్సరంలో కూడా సంక్షేమ పథకాల అమలులో ముందు వరుసలో ఉంచేందుకు కృషి చేద్దామని,అలాగే ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం టిఎన్జీవోల సంఘం ఎల్లవేళలా అండగా ఉంటుందని కొనియాడారు.తదుపరి ఉద్యోగులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రెసా జిల్లా అధ్యక్షులు యండి వకీల్,కార్యదర్శి కృష్ణ,టిఎన్జీవో నాయకులు సాహెద్‌బాబు,రవీంధర్,రాజేంధర్,రాజేశం,మధుకర్,మహముద్,శ్రీనివాస్,సంపత్,కుమారస్వామి,మమత,రాజశ్రీ,శైలజ,ఉద్యోగులు పాల్గొన్నారు.

## జిల్లా బీజేపీ అధికార ప్రతినిధిగా లక్ష్మీనారాయణ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధిగా మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ బలోపేతానికి, రాబోయే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు గెలుపుకోసం పనిచేస్తానన్నారు. నాపై నమ్మకంతో బాధ్యతను అప్పగించిన ఇందూరి ఎంపీ అరవింద్, జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ, రాష్ట్ర, జిల్లా, పధాధికారులకు, బీజేపీ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణాధ్యక్షుడు బింగి వెంకటేష్, సీనియర్ నాయకులు చిరుమల్ల ధనుంజయ్, రుద్ర శ్రీనివాస్, జక్కుల జగదీశ్వర్, ఆకుల రంజిత్, గిన్నెల అశోక్, రాజేందర్, ఆంజనేయులు, గణేష్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు తాడికల్ లో శ్రీరామ జన్మభూమి అక్షింతల శోభయాత్ర

శంకరపట్నం, ప్రభాత వార్త:



మండలంలోని తాడికల్ గ్రామ సర్పంచ్ కీసర సుజాత సంపత్ ఆధ్వర్యంలో మంగళవారం అయోధ్య రామ మందిరం ట్రస్ట్ నుండి వచ్చిన శ్రీరామ అక్షింతలను కేశవపట్నం గ్రామ హనుమాన్ టెంపుల్ నుండి తీసుకుని వచ్చినట్లు తెలిపారు. నేడు గ్రామంలో భక్తులతో శోభాయాత్ర నిర్వహణ జరుగుతుందని గ్రామసర్పంచ్ కీసర సుజాత సంపత్ తెలిపారు. వారు మాట్లాడుతూ.... గ్రామంలో రేపు ఉదయం 6.30 గంటలకు గ్రామంలోని అయ్యప్ప భక్తులు, యువకులు, ప్రజలు శోభాయాత్రలు పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు. అనంతరం గ్రామ ప్రజలకు ఇంటింటికి శ్రీరాముని అక్షింతలు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుమార్, వార్డు సభ్యులు ఉదయ్ కుమార్, రంజీత్, గ్రామపంచాయతీ సిబ్బంది, కారోబార్ రాణవేణి ఓదెలు, రవి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లోక బాపురెడ్డి జన్మదిన వేడుకలు

కథలాపూర్, ప్రభాతవార్త



జననేత రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ నాగం భూమయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ వర్దినేని నాగేశ్వర్‌రావు కేక్‌కట్ చేసీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ చైర్మెన్ గుండారపు సౌజన్యగంగాధర్, ఫాక్స్ చైర్మెన్ మిట్టపల్లి లక్ష్మీ, నాయకులు గంగారెడ్డి, సోమదేవేందర్, గజ్జెల స్వామి, ఆంజనేయులు, రమేష్, రఫీ, విద్యాసాగర్, శంకర్, జనార్ధన్‌రెడ్డి, భాస ్కర్, సంజీవ్, రామకృష్ణ, మహిపాల్, గంగాధర్, రాజుకుమార్, జానీ, రాజు, శేఖబ్, భూమేష్, రమేష్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా గీకురు రవీందర్

చిగురుమామిడి, ప్రభాతవార్త



కరీంనగర్ జిల్లా పరిషత్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా చిగురుమామిడి మండల జడ్పీటీసీ గీకురు రవీందర్‌ను డీసీసీ అధ్యక్షులు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నియామకం చేసినట్లు రవీందర్ తెలిపారు. ఫ్లోర్ లీడర్‌గా ఎంపికైన జడ్పీటీసీ రవీందర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం దిశగా పనిచేస్తాన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు చేరువగా ప్రజా పాలన చేపట్టడం హర్షణీయమన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఆరు గ్యారంటీ హామీలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజాయితీగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ప్రజలకు చేరేందుకు కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తన ఎంపికకు సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి గార్లకు కృతజ్ఞతలు తెలిపారు.

# కోరుట్ల వార్త

## వైభవోపేతంగా లక్ష పుష్పార్చన

కోరుట్ల, ప్రభాతవార్త





పట్టణంలోని శ్రీఅయ్యప్పస్వామి, జ్ఞాన సరస్వతీ మాత దేవాలయంలో సామూహిక లక్ష పుష్పార్చన సోమవారం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు పాలెపు రాముశర్మ ఆధ్వర్యంలో ఆలయంలోని అయ్యప్ప స్వామి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు చేపట్టారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వేద మంత్రోత్సరణల మధ్య స్వామి ఉత్సవ మూర్తికి లక్ష పుష్పార్చనను ఘనంగా చేపట్టారు. ఈ మేరకు రంగు రంగు పూలతో ఆలయాన్ని అలంకరించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత గౌరవాధ్యక్షుడు చిదురాల నారాయణ, అడ్‌హక్ కమిటీతో పాటూ స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్‌ను మార్యదపూర్వకంగా కలిసిన ఇండియన్ రెడ్ క్రాస్ కార్యవర్గం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర తమిళసై సౌందర్య రాజన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కరీంనగర్ ఇండియన్ రెడ్ క్రాస్ సెక్రటరీ ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, ఫార్ఛ్యూన్ మెడికేర్ హాస్పిటల్ చైర్మన్ ముప్పిడి రాజశేఖర్‌రెడ్డి, యూత్ కో ఆర్డినేటర్ యశ్వంత్‌రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలుతో పాటు,చేతితో తయారుచేసిన గవర్నర్ యొక్క ఫోటో జ్ఞాపికను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా గవర్నర్ హర్షం వ్యక్తం చేస్తూ రెడ్ క్రాస్ సొసైటీ యొక్క సేవలను మరింత విస్తృతంగా చేపట్టాలని తెలిపారు.

## శ్రీవేంకటేశ్వరాలయంలో నమ్మళ్వార్ పరమ పదోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీవేంకటేశ్వరాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం నమ్మళ్వార్ పరమ పదోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేట్టారు. నమ్మళ్వార్ పరమ పదోత్సవ కార్యక్రమంలో రెండవ రోజు ఆలయంలో తిరువాయిమోడి అనుసందానం చేశారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు బీర్నంది లక్ష్మీనరసింహాచారి, నేరేళ్ల రామకృష్ణ శాస్త్రి, నేరేళ్ల శ్రీనాధశాస్త్రి, కలకుంట్ల నర్సింహమూర్తి, భక్తులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలు పరిష్కరిస్తాం

**ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



పెన్షనర్ల,సీనియర్ సిటిజెన్స్ సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి అన్నారు.సోమవారం నూతన సంవత్సరం 2024 సందర్భంగా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్, తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖల రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో కలిసి పుష్పగుచ్చాలు తమ అసోసియేషన్స్ తరపున అందించి శుభాకాంక్షలు తెలిపారు.సోమవారం స్థానిక దేవిశ్రీ గార్డెన్‌లో పెన్షనర్స్,సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ల తరపున ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కలిశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పెన్షనర్స్,తెలంగాణ ఆల్‌సీనియర్స్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్,పెన్షనర్స్ జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్,సీనియర్ సిటిజెన్స్ జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వి.ప్రకాష్, అసోసియేట్ అధ్యక్షుడు, కాన్సిలియేషన్ అధికారి పి.హన్మంత్‌రెడ్డి, ఉపాధ్యాయుడు ఎండి యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్‌రావు, నాయకులు దేవేందర్‌రావు,నారాయణ,ఎండి ఎక్బాల్, హన్మండ్లు,సీనియర్ సిటిజెన్స్,పెన్షనర్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మంచానికే పరిమితమైన కప్పల సంతోష్

**తన కొడుకును ఆదుకోవాలని ఆవేదన చెందుతున్న తల్లి**

**బుగ్గారం,ప్రభాతవార్త :**



బుగ్గారం మండల కేంద్రానికి చెందిన కప్పల సంతోష్ గత ఆరు సంవత్సరాలుగా అనారోగ్య కారణంతో మంచానికే పరిమితమై ఉంటున్నాడు. సంతోష్ 27 పుట్టుకతోనే అంగవైకల్యంతో జన్మించిన సంతోష్ ఆత్మవిశ్వాసంతో డిగ్రీ చదువుతూ ఉండగానే ఆరు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో కాలు మూడు భాగాలుగా విరిగి నడవలేని స్థితిలో ఉంటున్నాడు.ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా కుటుంబం అతనిని చదివిస్తూ ఉంది అదే సమయంలో తండ్రి కప్పల పోషన్న మూడు సంవత్సరాలుగా పక్షపాతం వచ్చి కాలు చేయి నడుము పడిపోవడంతో లేవలేని స్థితిలో బాధపడు తూ ఉన్నాడు.వీరి ఇద్దరి కొరకు మందుల ఖర్చులు నెలకు 20 వేలు నెలఖర్చు అవుతున్నాయని కాలు ఆపరేషన్ చేస్తామని డాక్టర్లు సూచించడంతో ఆపరేషన్ కొరకు తీసుకెళ్లే సమయంలో గుండె ప్రాబ్లం వచ్చిందని సంతోష్ తల్లి ఆవేదన వ్యక్తం చేసింది.తల్లి కూలి పనిచేస్తూ,సంతోష్‌కు వచ్చే వికలాంగుల పెన్షన్ ఆధారపడి జీవిస్తున్నారు. సంతోష్ కాలు ఆపరేషన్ చేస్తే నడవగలుగుతాడని వైద్యులు తెలిపారని కానీ మా వద్ద ఆపరేషన్ కొరకు డబ్బులు లేవని ఆర్థికసాయం చేస్తే కొడుకు నడవగలుగుతాడని ఎవరన్నా దాతలు ఆర్థికసహాయం చేసి కుటుంబాన్ని ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేసింది.దాతలు ఆర్థిక సాయం చేయాలి అనుకునే వారు అకౌంట్ నెంబర్ 62414630352, ఐఎఫ్ఎస్‌సి కోడ్ ఎస్‌బిఐఎన్0013337 ధర్మపురి,గూగుల్ పే నెంబర్ 8297335443 కు తోసిన సహాయం చేయాలని కోరారు.

# జగిత్యాల వార్త

## ఘనంగా గోదా రంగనాథుల కళ్యాణం వేడుకలు

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ వీధి హరిహరాలయంలో ధనుర్మాస ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి.దీనిలో భాగంగా సోమవారం హరిహరాలయంలో శ్రీ గోదా రంగనాథ కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయాన్ని సాంప్రదాయ బద్ధంగా సర్వాంగ సుందరంగా అలంకరించారు.ప్రత్యేక వేదికపై ఉత్సవమూర్తుల నుంచి కళ్యాణ వేడుకలను కొనసాగించారు.భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణతో పాటు ఆశీర్వచనం,కళ్యాణ అక్షితలు అందజేశారు.కళ్యాణ వేడుకలను తిలకించి భక్తులు నేత్రానంద భరితులయ్యారు.వైదిక క్రతువులు సభాపతి తిగుళ్ల సూర్యనారాయణశర్మ,విషుశర్మ నిర్వహించారు.కంజర్ల అనంతాచార్యుల దంపతులు కళ్యాణ వేడుకలను నిర్వహించారు.

# అయోధ్య అక్షింతలు పంపిణీ ప్రారంభం

**-చెప్యాల ఘనంగా శోభాయాత్ర**

**కొడిమ్యాల,ప్రభాతవార్త :**



కొడిమ్యాల మండల చెప్యాల గ్రామంలో రామాలయంలో పూజలు అందుకున్న అయోధ్య నుంచి వచ్చిన రాముని అక్షింతలతో ఘనంగా శోభాయాత్ర నిర్వహించి ఇంటింటికి అందజేశారు.మహిళలు హారతులతో అయోధ్య అక్షింతలు ఊరేగింపు జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఊట్కూరి రాజశేఖర్‌రెడ్డి,ఉపసర్పంచ్ ఎల్లయ్య,ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు వడ్లకొండ బుచ్చి రాములు,మండల గోపాల్‌రెడ్డి,గుగ్గిల నాగభూషణంచారి,పీసరి నాగరాజు,శ్రీరామ సేవా సమితి సభ్యులు ఊట్కూరి మల్లారెడ్డి,మండల కార్తీక్‌రెడ్డి,జంతుల వెంకటరమణారెడ్డి,జంతుల సత్తయ్య,జిడిగె సాయికుమార్,నోముల తిరుపతిరెడ్డి,జంతుల రాజు,మొగిలి వెంకటేష్,గుర్రాల రాజు,దుగ్గిల మహేష్,మహిళలు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి చదువుకు ఆర్థిక సాయం

**ధర్మపురి,ప్రభాతవార్త :**



దోనూర్ గ్రామానికి చెందిన మంత్రి అంజలికి శాతవాహన విశ్వవిద్యాలయంలో ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీతో సీట్ వచ్చింది.ప్రతి సంవత్సరం 40 వేల రూపాయలు ఫీజు కట్ట వలసి ఉండగా ఆర్థిక ఇబ్బందులతో ఫీజు కట్టలేని స్థితిలో ధర్మపురికి చెందిన డబ్ల్యూహెచ్‌వై టీమ్,ఇతర దాతల సహకారంతో 40 వేల రూపాయలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వై టీమ్ కన్వీనర్ డా.గొల్లపల్లి గణేష్,సభ్యులు పెండ్యాల సంజీవ్,జన్మంచి వంశీకృష్ణ,దోనూర్ పాఠశాల ఉపాధ్యాయురాలు ఉమాదేవి,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థిని అంజలి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా నూతన సంవత్సరం వేడుకలు

**జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సరం వేడుకలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ఠ బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపడం,త్రిబుల్ రైడింగ్,అతివేగం అజాగ్రత్తగా వాహనాలు నడిపిన పలు వాహనాలను గుర్తించడం జరిగిందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా నిన్న రాత్రి నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 60 మంది పట్టుబడడం జరిగిందని తెలిపారు.అనంతరం వారికి కౌన్సిలర్ నిర్వహించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.అధికారులు సిబ్బందిని బృందాలుగా ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించామని వివరించారు.

# రాజారాంపెల్లిలో ఘనంగా హ్యాపీ న్యూ ఇయర్ వేడుకలు

**ఎండపల్లి,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో ఏలేటి రాజారాం రెడ్డి కాంప్లెక్స్ నూతన సంవత్సరం వేడుకల్లో జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మంతెన సురేష్,బైరి రామచంద్రం,భరత్ రాజేశ్,మెడికల్ సురేష్,పద్మారం పాల్గొన్నారు.

# ఎండపల్లి మండలంలో నూతన సంవత్సర వేడుకలు

**ఎండపల్లి,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో ఎండపల్లి ఎంపిటిసి కాంగ్రెస్ నాయకులు ఎండి బషీర్‌బాయ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకాలను ప్రతిపేద ప్రజలకు అందేలా చూస్తామని ఉమ్మడి మండలంలో ఏ సమస్య వచ్చిన దాన్ని కచ్చితంగా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో అంబారిపేట ఎంపిటిసి జాడీ సుజాత రాజేశం,ఎండి తోఫేటి బాలలింగంగౌడ్,మంతెన నర్సయ్య,దేవి రవీందర్,గాజుల విజయ్‌గౌడ్,మంతెన లక్ష్మణ్‌దేవి,అనిల్,మంతెన మహేష్,బూసారపు అశోక్‌గౌడ్,ఆజాద్ నరేష్,స్వామి,తిరుపతి,రాజేశ్,తదితరులు పాల్గొన్నారు.



# మా అనాధ వృద్ధాశ్రమానికి నిత్యవసర సరుకులు వితరణ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



అనాధ వృద్దా శ్రమానికి ఆక్స్ ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠ శాలకు చెందిన విద్యా ర్థులు కిడ్డి బ్యాంక్‌లో దాచు కున్న డబ్బులతో సోమవారం వృ ద్దాశ్రమంలోని వృదద్దులకు వితరణగా నిత్య వసర సరు కులు అంద చేశారు.

గంభీరావుపేట మండల కేంద్రంలోని మా నూతన సంవత్సరం పురస్కరిం చుకుని

విద్యార్ధులు అనాధ వృద్ధాశ్రమానికి వెళ్లి వారికి సరు కులు అందించారు. రూ. 18వేల విలువ చేసే సరుకులను అందచేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు మల్లుగారి నర్సాగౌడ్ మాట్లాడుతూ గత ఎనమిది సంవత్సరాలుగా విద్యార్ధులు నిత్యవసర సరుకులు వితరణగా అందిస్తు సేవాగుణాన్ని ప్రదర్శిస్తున్నారని తెలిపారు. సమాజంలో ఇకముందు ఇటువంటి అనాధ ఆశ్రమాల అవసరము లేకుండా చేయాల్సిన బాధ్యత రాబోయే తరాల విద్యార్ధులు మరియు యువతదే అన్నారు. భవిష్యత్తులో విద్యార్ధులు గొప్పగా ఎదుగాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు పలువురు విద్యార్ధులు పాల్గొన్నారు.

# కొత్తగట్టు గ్రామంలో శ్రీరాముని అక్షింతల ఊరేగింపు

శంకరపట్నం, ప్రభాత వార్త:

మండలంలోని కొత్తగట్టు గ్రామంలో సోమవారం శ్రీ అయోధ్య రామ మందిర్ తీర్థ ట్రస్టు నుండి వచ్చిన అక్షింతలను సోమవారం గ్రామ సర్పంచ్ ముకిరాల కిషన్ రావు ఆధ్వర్యంలో గ్రామంలోని హనుమాన్ దేవాలయం వరకు అంగరంగ వైభవంగా ఊరేగింపుగా తీసుకపోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముక్కిరాల కిషన్ రావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మాడ వెంకట్ రెడ్డి, ఎంపిటిసి ఉప్పుగల్లు మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ సర్వ తిరుపతి, భక్తులు సాయిరాం, భద్రారావు, మాడ చొక్కారెడ్డి, సుద గోని శ్రీనివాస్ గౌడ్, ఇంద్రసేనా రెడ్డి, కోరే మాదిరెడ్డి, సంతోష్, కొండల్ రెడ్డి, తాడిచర్ల తిరుపతి, కొక్కిరాల భాస్కర్ రెడ్డి, తీగల రాజు, నల్ల భాస్కర్ రెడ్డి, కోరంకొండ సాయి, మూల సంపత్, సిద్దూరి సంపత్ రావు, బండారి సంపత్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ షాక్‌తో రెండు గొర్రెల మృతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన జంగం రాజుయాదవ్‌కు చెందిన రెండు గొర్రెలు సోమవారం విద్యుత్ షాక్‌తో మృతి చెందాయి. రోజు మాదిరిగానే మానేరు వాగు శివారులో వేపుతున్నారు. గొర్రెలు మానేరు వాగులో నీరు తాగడానికి వెళ్లి రైతులు నీళ్ల కోసం ఏర్పాటు చేసుకున్న విద్యుత్ మోటర్ వైర్లు నీళ్లలో ఉండడంతో ప్రమాధవశాత్తు విద్యుత్ షాక్ తగిలి రెండు గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. మృతి చెందిన గొర్రెల విలువ దాదాపు రూ.25వే వరకు ఉంటుందని తెలిపారు. గొర్రెల కాపరి కుటుంబానికి ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందించాలని నర్మాల యాదవ సంఘం అధ్యక్షులు బొంగు మల్లేశంయాదవ్ కోరారు. వీరి వెంట ఉపాధ్యక్షులు జంగం కిషన్‌యాదవ్, ధర్మేందర్, లైన్‌మెన్ అంజయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పొలాల వద్ద నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్న రైతులు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం హరిపురం గ్రామంలో గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో వ్యవసాయ పొలాలలో గ్రామ రైతులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ.... నూతన సంవత్సరం సందర్భంగా పంటలు సమృద్ధిగా పండి రైతులకు లాభాలు ఉండాలని, రైతులకు ఎలాంటి నష్టాలు జరగకుండా ప్రభుత్వం అండగా ఉండాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు గుండేటి ఐలయ్య యాదవ్, సాతురి రాజేశం, గట్టు సమ్మయ్య, బండారి మల్లయ్య, ఆసారి ఎర్రయ్య, అత్తెపల్లి శ్రీను, మద్దెల మహి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి చెందిన సంఘటన సోమవారం జగిత్యాల రూరల్ మండలంలో చోటు చేసుకుంది.జగిత్యాల పట్టణంలోని అశోక్‌నగర్‌కు చెందిన సామ హేమేంధర్‌రెడ్డి భార్య సామ సుజాత సోమవారం ఉదయం ఇంటి వద్ద నుండి స్కూటీపై హెల్మెట్ పెట్టుకొని పొలాస శ్రీ పౌలస్తీశ్వరాలయం దైవదర్శనానికి వెళ్లింది.మార్గమధ్యం పొలాస గుడి మూలమలుపు వద్ద ధర్మపురి నుండి వస్తున్న ఆర్టీసి బస్సు ఢీకొనడంతో అక్కడిక్కడే మృతి చెందింది.అక్కడ ఉన్న స్థానికులు గమనించి అంబులెన్స్ సమాచారం ఇవ్వడంతో జగిత్యాల సివిల్ హాస్పిటల్‌కు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.మృతురాలి సుజాతకు ఒక కూతురు చిన్మయిరెడ్డి కెనడాలో ఉన్నత విద్య అభ్యసిస్తున్నది.విషయం తెలియగానే ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సివిల్ హాస్పిటల్ చేరుకొని పోస్టుమార్టం అయ్యేంతవరకు అక్కడే ఉండి కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి వ్యక్తం చేశారు.సుజాత మృతి వార్త తెలియగానే పట్టణంలోని కాలనీవాసులు తీవ్ర దిగ్భ్రాంతికి గురై,మృత దేహానికి నివాళులర్పించి సానుభూతి వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు.



# హౌజింగ్ బోర్డ్ కాలనీలో శ్రీరామ అక్షింతలు పంపిణీ..

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో అయోధ్య నుండి వచ్చిన శ్రీరాముని అక్షింతలను సాయిబాబా ప్రాంగణంలోని లక్ష్మి గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం శ్రీరామ భక్తులు ప్రత్యేక పల్లకిలో శ్రీరాముని విగ్రహంతో హౌసింగ్ బోర్డ్ కాలనీలో డప్పుచప్పుళ్ళతో ఊరేగింపుగా ఇంటింటికి వెళ్ళి శ్రీరాముని అక్షింతలను పంపిణీ చేశారు. ఊరేగింపుగా తమ ఇంటి ముందుకు వచ్చిన శ్రీరాముని చిత్రపటాలకు మహిళలు సంతోషంగా మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ భక్తులు కూర విజేందర్ రెడ్డి, ఎర్రబెల్లి సంపత్ రావు, వేముల జగన్, తూడి రవిచంద్ర రెడ్డి, అనుమాస రాజేందర్, నసిరోద్దిన్, శంకర్, ఉప్పుల సాంబశివ రెడ్డి, గుడిపాటి కొమురారెడ్డి, రవీందర్, సదాశివుడు, కొమురయ్య తదితరులు

# మానవత్వం చాటుకున్న డాక్టర్ ఎండి.మోయిన్ పాషా

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలంలోని లొంకకేసారం సర్పంచ్ ఎండి. మంజూర్ తనయుడు డాక్టర్ ఎండి.మోయిన్ పాషా కల్వచర్ల నుండి హైదరాబాద్ వెళ్తుండగా మార్గమద్యంలో రాఘవపూర్ ప్రధాన రహదారి వద్ద యాక్సి డెంట్ జరిగి రోడ్డు ప్రక్కన తీవ్ర గాయాలతో పడి ఉన్న వ్యక్తులను గమనించి వారి వద్దకు వెళ్ళి వాళ్ళ కు మంచినీళ్ళు తాగించి జరిగిన సంఘటన గురించి వివరాలను అడిగి తెలుసున్నారు.వారిని అంబులెన్స్‌కు ఫోన్ చేసి హాస్పి టల్ కు తరలించి మానవత్వం చాటుకున్నారు.విషయం తెలుసుకున్న స్థానికులు ఆపదలో ఆదుకోని ఉధారత చాటుకన్న డాక్టర్ ఎండి.మోయిన్ పాషా ను అభినందించారు.

# నూతన సంవత్సర వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి పట్టణంలోని శాంతినగర్ న్యూ బిలివర్ చర్చిలో 2024 నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. పెద్దపల్లి నియోజక వర్గ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పాల్గొని ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన సంవత్సరంలో నియోజక వర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ పెద్దపల్లి నియోజక వర్గ ప్రజలందరికీ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు నూగిళ్ల మల్లయ్య, సయ్యద్ మస్రత్, భూతగడ్డ సంపత్, ఉప్పు రాజు, బొడ్డుపల్లి శ్రీనివాస్, సుదమల్ల అమ్రేష్; దొడ్డుపల్లి జగదీష్, బండారి సునీల్ గౌడ్, ఎండి.నదీం, దేవరకొండ రాజు, శ్రావణ్, చర్చి పాస్టర్స్, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల సందర్భంగా మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్. అనంతరం ఎత్తు బంగారాన్ని (బెల్లం) మొక్కు చెల్లించు కున్నారు.అంతకుముందు ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి, శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు అంకం మమత సతీష్,మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కిషన్,ఎంపిటిసి గంగన్న,మాజీ ఎంపిటిసి భీమ సత్తయ్య,కో ఆప్షన్ సభ్యులు ముత్యాల



స్వామి,బిఆర్ఎస్ నాయకులు సూర్య ప్రకాష్, తిరుపతి, మల్లారెడ్డి,మహేష్, రాజకు మార్, జలేంధర్, అశోక్,శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

# ఘనంగా మల్యాల అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవం

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రంలోని ఒర్రెగడ్డలో గల హరిహర అయ్యప్ప స్వామి వారి ఆలయం 7వ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహిం చారు. ఆలయ స్థాపకులు గురు స్వామి మిట్టపల్లి లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శ్రీ అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక అలంకరణ జరిపి స్వామివారికి ప్రత్యేక పూజలు, అరట్టు మహోత్స వాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. అంతేకాకుండా పంచామృత అభిషేకాలు,



అన్నదానం నిర్వహించి సాయం త్రం మెట్ల పూజను వైభవంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి అయ్యప్ప దీక్ష స్వాములతో పాటు పలువురు భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి మల్యాల మేజర్ పంచాయతీ సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, పద్మశాలి సంఘం అధ్యక్షులు బోడ గోవర్ధన్, మాజీ ఎంపిటిసి దూస వెంకన్న తో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఆలయ పూజారులు రోహిత్ శర్మ, కర్షణ పాండే, శివ కాంత్ పాల్గొన్నారు.

## మల్యాలలో నూతన సంవత్సర వేడుకలు

మల్యాల, ప్రభాత వార్త:



నూతన సంవత్సరం వేడుకలను మల్యాలలో ఘనంగా నిర్వహించారు. 2023 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన 2024 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఒకరికొకరు విషెస్ తెలుపుతూ యువకులు ఆనందోత్సవాల మధ్య వేడుకలను నిర్వహించారు. డిసెంబర్ 31 వీడ్కోలు చెబుతూ అర్ధరాత్రి కేకులు కత్తిరించడమే కాకుండా టపాసులు పేల్చి నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికారు. సోమవారం మల్యాలలోని గీత కార్మిక సంఘం అధ్యక్షులు యాగాండ్ల సుమన్ గౌడ్, నాయకులు కాలికంటి రాజశేఖర్ ల ఆధ్వర్యంలో గీత కార్మిక సంఘ నాయకులు, యువకులు కలిసి స్థానిక ఎల్లమ్మ గుడివద్ద కేక్ కత్తిరించి న్యూ ఇయర్ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పొన్నం పరుశురాములు, శ్రీనివాస్ గౌడ్, ముస్కెం నరేష్ గౌడ్, లల్లారే మహేష్ గౌడ్, పొన్నం సాయికిరణ్ పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ నాయకులు తుమ్మనపల్లి జన్మదినవేడుకలు

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



బిఆర్ఎస్ పార్టీ నాయకులు,నుస్తులాపూర్ మాజీ సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు తన నివాసంలో.సీనన్న యువ సేనా నాయకులతో కలిసి కేకు కట్ చేశారు.అనంతరం కరీంనగర్‌లోని నియో హెల్పింగ్ హ్యాండ్స్‌లో అనాథ పిల్లలకు పండ్లు ,నిత్యావసర సరుకులను అందజేశారు.కరీంనగర్ లో మాజీ ఎంపీ వినోద్ కుమార్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్,సర్దార్ రవిందర్ సింగ్ ,చల్లా హరిశంకర్ శ్రీనివాసరావు కు శుబాకాంక్షలు తెలయజేవారు.ఈ కార్యక్రమంలో దొంత సాగర్,పెద్దపల్లి అజయ్,గుంటి మధుకర్,తమ్మనవేని రాజు,గూడ సందీప్,సాగర్ రావు,నిస్సార్,పార్నంది నాగరాజు,గణేశ్,ఒర్సు కుమార్,గంగిపల్లి సదానందం,అసోద సరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఏర్పడిన రాజ్యలక్ష్మి కాలనీ ప్రారంభోత్సవం

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ పరిధిలో నూతనంగా ఏర్పడిన రాజ్యలక్ష్మి కాలనీ ప్రారంభోత్సవం సోమవారం జరిగింది. మాజీ కౌన్సెలర్, సీనియర్ ప్రజా నాయకుడు గాజుల రాజమల్లు ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సరం వేళ సింగరేణి మెడికల్ కాలేజీ పక్కన నూతనంగా ఈ కాలనీ ఏర్పాటు జరిగింది. సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్పొరేషన్ పార్టీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ మహంకాళి స్వామి కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధుల సమక్షంలో రాజమల్లు దంపతులు, కాలనీవాసులు వేద మంత్రోచ్ఛరణలతో నూతన కాలనీ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు మాట్లా డుతూ కాలనీ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామని, మరింత అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ల కల్వచర్ల కృష్ణవేణి, కాల్వ స్వరూప శ్రీనివాస్, సాగంటి వంకర్, దాతు శ్రీనివాస్, పులేందర్, దుబాసి లలిత మల్లేష్, నాయకులు, కాలనీవాసులు కచ్చకాయల సదానందం, గాజుల హరీష్, దబ్బెట శంకర్, ఉరవకొండ రమేష్, కెపి రాజ్‌కుమార్, శంకర్, రమేష్, సమ్మయ్య, రాజేందర్, బేబీ



శ్రీనివాస్‌తోపాటు అధిక సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

రాజన్న
సిరిసిల్ల
వార్త

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః



ఘనంగా నూతన సంవత్సవర వేడుకలను ఘనంగా నిర్వహించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ కేక్ కట్ చేసి అధికారులకు,సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.9వార్డులో కస్తూర్భా పాఠశాలలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ జిందం కళ కేక్ కట్ చేసి విద్యార్ధినిలకు శుభాకాంక్షలు తెలిపారు.పట్టణ ప్రజలు ఒకరి ఒకరు అలయిబలయి చేసుకుంటు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## నూతన క్యాలెండర్ అవిష్కరించిన మున్సిపల్ ఛైర్‌పర్సన్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః



సిరిసిల్ల మున్సిపల్ ఛైర్‌పర్సన్ జింద కళ ఎల్ఐసి ఎజెంట్ కూర శ్రీధర్,ఎల్ఐసి డెవలప్ మెంట్ మహిపాల్ రెడ్డి ఎల్ఐసి క్యాలెండర్‌ను అవిష్కరించారు.అనంతరం కేడిసిసి బ్యాంక్ క్యాలెండర్,డైరిని అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి,డైరెక్టర్ కమాలాకర్ మ్యాన రవి,అంజయ్య,దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.కేడిసిసి బ్యాంక్ మేనేజర్ దామోదర్,బాలయ్య,వెంగళ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌వి అల్ఫోర్స్‌లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల క్రాస్ రోడ్డు వద్ద గల ఎన్ఎస్‌వి అల్ఫోర్స్ పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన విద్యార్థులో కలిసి ఉపాధ్యాయులు న్యూ ఇయర్ 2024 కేక్‌ని కత్తిరించి సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థులు వెల్కమ్ టు 2024 అంటూ కేరింతలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కెసిఆర్ నాయకత్వంలో ప్రగతి పథంలో ప్రయనించిన తెలంగాణ

**- రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి**

గోదావరిఖని, ప్రభాతవార్త.



కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ 10 ఏళ్లలో ప్రగతి పథంలో పరుగులు పెట్టిందని, ప్రతి ఇంటికి సంక్షేమం... ప్రతి ముఖంలో కెసిఆర్ ఆనందం నింపారని రామగుండం తాజా మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ నిర్వహించారు. కార్యాలయంలో కేక్ కట్‌చేసి పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధిలో దేశం లోనే అగ్రగామిగా కెసిఆర్ నిలిపారని అన్నారు. బిఆర్ఎస్ అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేస్తున్న పార్టీ శ్రేణులకు సముచిత స్థానం వస్తుందని అన్నారు. రాబోయే సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి, కార్పొరేషన్ ఎన్నికల్లో అవకాశం వస్తుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పని చేయాలని అన్నారు. అనంతరం ఆయన రామగుండం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్ ఇంజపురి పులేందర్, దొంత శ్రీనివాస్, దాతు శ్రీనివాస్, సాగంటిశంకర్, కవ్వచర్ల కృష్ణవేణి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోపు అయిలయ్య యాదవ్, నడిపల్లి మురళీధర్ రావు, మాదాసు రామ్మూర్తి, తోడేటి శంకర్ గౌడ్, పర్లపల్లి రవి, చల్లగురుగుల మొగిలి, దాసరి ఎల్లయ్య, ముప్పిడి సత్యప్రసాద్, అచ్చ వేణు తదితరులున్నారు.

# సింగరేణి ఆర్జీ 1లో 95శాతం బొగ్గు ఉత్పత్తి

**- ఇప్పటి వరకు వార్షికంగా 94శాతం**
**- ఉత్పత్తి వివరాలను వెల్లడించిన జిఎం**

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1లో డిసెంబర్ నెలలో 4,04,500 టన్నులకు గాను 3,85,467 టన్నులతో 95శాతం బొగ్గు ఉత్పత్తి జరిపినట్లు జిఎం చింతల శ్రీనివాస్ తెలిపారు. జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. ఆర్జీ 1 ఏరియాలో గనుల వారిగా జిడికె 1, 3 నుంచి 13,973 టన్నులు, జిడికె 2, 2ఎ గని నుంచి 19,418 టన్నులు, జిడికె 11ఎ గని నుంచి 57,690 టన్నులు, జిడికె ఓసి 5 నుంచి 2,94,386 టన్నులు ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. ఆర్జీ 1 ఏరియాలో ఇప్పటి వరకు వార్షికంగా డిసెంబర్ ముగింపు వరకు 32,44,900 టన్నులకు గాను 30,38,313 టన్నులతో 94శాతం బొగ్గు ఉత్పత్తి జరిగినట్లు తెలిపారు. ఇక సింగరేణి వ్యాప్తంగా ఇప్పటి వరకు 541,56,200 టన్నులకు గాను 496,61,348 టన్నులతో 92శాతం ఉత్పత్తి జరిగినట్లు తెలిపారు. 78 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యంలో ఇప్పటి వరకు 63 శాతం బొగ్గు ఉత్పత్తి జరిగినట్లు తెలిపారు. బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనకు సమష్టిగాముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్ఓటూజిఎం ఎం.రాంమోహన్, ఏరియా రామ్ మూర్తి, 11 గ్రూప్ ఏజంట్ చిలక శ్రీనివాస్, 1 గ్రూప్ ఏజంట్ బానోతు సైదులు, పర్సనల్ మేనేజర్ కిరణ్ కుమార్, ఓసిపి 5 ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.చంద్రశేఖర్, డిజిఎం ఫైనాన్స్ ధనలక్ష్మి బాయి, డిజిఎం సివిల్ నాగేశ్వర్ రావు, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, డిజిఎం ఏరియా వర్క్‌షాప్ మదన్ మోహన్, ఆడిట్ అధికారి రాజం, ఎజిఎం ఐఈడి ఆంజనేయులు, సర్వే అధికారి పి.ప్రభాకర్, ఎస్టేట్ మేనేజర్ బాలసుబ్రహ్మణ్యం, డివైసిఎం కిరణ్ రాజ్‌కుమార్, పర్చేస్ అధికారి శ్రీనివాస్, ఫారెస్ట్ అధికారి అఖిలాష్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, సీనియర్ పిఒలు బంగారు సారంగపాణి, శ్రావణ్, హనుమత్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# దళితుల ఆత్మగౌరవ పోరాటమే భీమ్ కోరేగాం

**- కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహాంకాళి స్వామి**
**- ఘనంగా భీమ్ కోరేగాం విజయ దివాస్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

దశాబ్దాల తరబడి దళితులు సామాజిక పరంగా ఎదుర్కొంటున్న వెలివేతకు వ్యతిరేకంగా చేసిన పోరాట ఫలితమే భీమ్ కోరేగాం విజయమని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహాంకాళి స్వామి అన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం గోదావరిఖనిలోని రామగుండం కార్పొరేషన్ కార్యాలయం ముందు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసి భీమ్ కోరేగాం విజయోత్సవ దినాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన మహాంకాళి స్వామి మాట్లాడుతూ ఆత్మగౌరవం కోసం దళితులు మహర్ కోరేగాం వీరులను స్ఫూర్తిగా తీసుకో వాలని అన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుకాంపల్లి సతీష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కల్వల శిరీష సంజీవ్, దొంత శ్రీనివాస్, నాయకులు వడ్డెపల్లి శంకర్, బొంకూరి మధు, మైస రాజేష్, మంతెన లింగయ్య, అడకపురం చంద్రమౌళి, దుబాసి బొందయ్య, పోగుల రంగయ్య, శనిగరం రామస్వామి, గొర్రె నర్సింగ రావు, రాసపల్లి రవికుమార్, శనిగరపు హరీష్, పుల్లూరి మహేందర్, పెరుక రవి, కల్వల రాజేశం, కనుకుంట్ల సమ్మయ్య, జనగామ శంకర్, కుడితల శివ, చిలుక ప్రసాద్, వాసపల్లి ఆనంద్ బాబు, మారుతి, సాయి తదితరులున్నారు.



# సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయం ఆవరణలో 2024 నూతన సంవత్సర వేడుకలను సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ హాజరై కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సింగరేణి ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు, యూనియన్ నాయకులకు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఈ సందర్భంగా ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలియజేశారు. ఉద్యోగులు సమష్టి కృషితో ఏరియా బొగ్గు ఉత్పత్తిలో ముందు వరుసలో నిలుపుతున్నారని, ఈ నూతన సంవత్సరంలో కూడా అదే విధంగా కొనసాగించాలని కోరారు. కొత్త సంవత్సరం అందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా శుభం కలగాలని కోరుకున్నారు. కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, ఏరియా ఇంజనీర్ నర్సింహా రావు, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామ చంద్ర, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, సర్వే అధికారి భూక్యా దేశాయి, డిజిఎం పర్చేజ్ హరినారాయణ, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సినీత, పర్సనల్ మేనేజర్ ఎస్.అనిల్ కుమార్, ఇఇ సివిల్ వినయ్ సాగర్, ప్రతాపగిరి రాజు, డివైపిఎం వేణుగోపాల్, వంశీ ధర్, జిఎం ఆఫీస్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త

## ప్రజా పాలన వార్డు సభలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



ప్రజా పాలన వార్డు సభలు మంగళవారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు 25, 26, 27, 28 డివిజన్లలో మధ్యాహ్నం 2 గంటల నుంచి 6గంటల వరకు 30, 31, 32 డివిజన్లలో నిర్వహించడం జరుగుతుందని రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కమిషనర్ సిహెచ్.నాగేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 3వ తేదీన 38వ డివిజన్‌లో నిర్వహించాల్సిన ప్రజా పాలన వార్డు సభను పరిపాలన కారణాల రీత్యా 5వ తేదీ ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాబట్టి ప్రజలు గమనించి, సహకరించాలని కోరారు.

## సింగరేణి ఆర్జీ 2లో 107శాతం బొగ్గు ఉత్పత్తి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2లో డిసెంబర్ మాసంలో 9,01,600 టన్నులకు గాను 9,60,426 టన్నులతో 107శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ ఒక తెలిపారు. సోమవారం ఆయన జిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. ఓబి వెలికి తీత 67,24,000 క్యూబిక్ మీటర్లకు గాను 50,19,240 క్యూబిక్ మీటర్లతో 75శాతం ఓవర్ బర్డెన్ వెలికి తీయడం జరిగిందని తెలిపారు. అలాగే ఈ నెలలో ఓసిపి 3 సిహెచ్‌పి నుంచి 8,77,236 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని ఎల్‌వి.సూర్యనారాయణ తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 67,39,600 టన్నులకు గాను 64,80,144 టన్నులు 96శాతం బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం జరిగిందని, రాబోయే మూడు నెలలో వంద శాతం ఉత్పత్తి సాధించే విధంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని వారు అన్నారు. ఈ సమావేశంలో ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఏరియా ఇంజనీర్ నర్సింహా రావు, డిజిఎం పర్సనల్, అధికారి ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం ఐఈ మురళీకృష్ణ, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామ చంద్ర, డివైపిఎం వేణుగోపాల్ ఉన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో చర్చిలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో గల సువార్త ప్రార్థన మందిరంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. చిన్నారుల నాటక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. 2023లో జరిగిన పరిణామాలను స్మరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చి పాస్టర్లు గోలి నర్సింహా రెడ్డి బైబిల్ ప్రవచనాలను ఉపదేశించారు. ఆదివారం రాత్రి 2023 చివరి రోజు ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ అరుణ్ దాస్, నాయకులు కట్కూరి పర్శయ్య, బొడ్డు దేవయ్య, పుల్కం లచ్చయ్య, గొర్రె దిలీప్, గోలి రాజేందర్, బాబు, దాస్, పవన్, దేవయ్య, గోలి రాజేందర్, పుల్కం నారాయణ, నర్సయ్య తదితరులున్నారు.



# డిసెంబర్ నెలలో ఆర్జీ-3 ఏరియా ఉత్పత్తి 95శాతం

**- అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఉత్పత్తి 102 శాతం**




**రామగిరి-ప్రభాతవార్త:** డిసెంబర్ నెలలో ఆర్జీ-3 ఏరియా ఉత్పత్తి 95శాతం,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఉత్పత్తి 102శాతం సాధించామని ఆర్జీ-3 ఏరియా జీఎం ఎన్.సుధాకర్ రావు,ఏపిఏ జీఎం కే.వెంకటేశ్వర్లు తెలిపారు.సోమవారం స్థానిక రామగిరి అతిథి గృహము నందు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు పాల్గొని డిసెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి రవాణా వివరాలను తెలిపారు.ఈ సందర్భంగా ఆర్జీ-3 ఏరియా జీఎం ఎన్.సుధాకర్ రావు మాట్లాడుతూ డిసెంబర్ నెలలో ఆర్జీ-3 ఏరియాకు నిర్దేశించిన 5.60 లక్షల టన్నులకు గాను 5.32 లక్షల టన్నులు సాధించి 95 శాతం బొగ్గు ఉత్పత్తి తో పాటు 85 శాతం మట్టి తీయడం మరియు 8.01 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు.ఓసి-2 ఉపరితల గని భవిష్యత్తు కోసం చేపట్టినటువంటి భూసేకరణ ప్రక్రియలో భాగంగా సంబంధిత గ్రామాల ప్రజలు సహకరించాలన్నారు.వారికి చట్ట ప్రకారం రావల్సిన వాటన్నింటిని ఇవ్వడం కోసం సంస్థ యాజమాన్యం కృషి చేస్తుందన్నారు. అలాగే అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జీఎం కే.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డిసెంబర్ నెలలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా కు నిర్దేశించిన 1.50 లక్షల టన్నులకు గాను 1.53 లక్షల టన్నులు అనగా 102 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు 1.50 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు.భవిష్యత్తులో నిర్దేశించిన లక్ష్యాలకనుగుణంగా పని చేయడానికి కృషి చేస్తామన్నారు.2023 లో అందరం కలిసి కట్టుగా భద్రత తో ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకున్నామో అదేవిధంగా ఈ నూతన సంవత్సరంలో కూడా భద్రత తో నిర్దేశించిన లక్ష్యాలను సాధించుకోవాలని జీఎంలు అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




## కొండగట్టు అంజన్నను
# దర్శించుకున్న ప్రభుత్వ విప్ లు





**మల్యాల, ప్రభాత వార్త:** నూతన సంవత్సరం సందర్భంగా కొండగట్టు పుణ్యక్షేత్రం శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో సోమవారం ప్రభుత్వ విప్ లు అద్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్ లు వేర్వేరుగా వచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికి ఆలయంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికలకు ముందు వారు స్వామివారి ఆలయంలో కట్టిన ముడుపులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.... కొత్త సంవత్సరంలో కొత్త ప్రభుత్వం కొత్త పాలనతో ప్రజలు సుఖ సంతోషాలతో, పాడిపంటలతో రైతులు అభివృద్ధి చెందాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో టంకశాల వెంకటేష్, సహాయ ఈవో శ్రీనివాస్ తో పాటు అర్చకులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజెన్స్ రక్షణకు ప్రాధాన్యమిస్తాం

**- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సీనియర్ సిటిజెన్స్ రక్షణకు మరింత ప్రాధాన్యమిస్తామని జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు.సోమవారం తెలంగాణ ఆల్‌సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,తెలంగాణ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో జిల్లా ప్రతినిధులు 2024 నూతన సంవత్సరం సందర్భంగా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్‌కు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తమ అసోసియేషన్ తరపున తెలిపారు.సీనియర్ సిటిజెన్స్ చట్టం అవగాహన దర్శినులను ఎస్పీ ఆవిష్కరించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ వయోవృద్ధుల సంరక్షణ బాధ్యత పిల్లలదేనని,వేధింపులకు,నిరాదరణకు గురిచేసిన వారు వయోవృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం ప్రకారం శిక్షార్హులేనన్నారు.సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కార్యవర్గ ప్రతినిధులు,సీనియర్ సిటిజన్లపై వేధింపులు,రక్షణ సమస్యలు వచ్చినా ఫిర్యాదు చేస్తే తగు చర్యలు పోలీస్ శాఖపరంగా వెంటనే తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యాక్షులు,పిసి హన్మంత్‌రెడ్డి, ఎండి యాకూబ్, కోశాధికారి వెలుముల ప్రకాష్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్ రావు, ఎండి ఎక్బాల్, నారాయణ, దేవేందర్‌రావు, సతీష్‌రాజ్, సత్యనారాయణ, కొండాపూర్, యాకూబ్,జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వృద్ధాప్య భద్రతే కాంగ్రెస్ లక్ష్యం

**- పాత పెన్షన్ పునరుద్ధరణకై కాంగ్రెస్ కట్టుబడి ఉంది**

**- టిఎస్‌సిపిఎస్ఈయూ క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ముప్పైకి పైగా సంవత్సరాల ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన ఉద్యోగి విరమణ అనంతరం వృద్ధాప్య భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందని అందులో పాత పెన్షన్ విధానం పునరుద్ధరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.సోమవారం ఇందిరాభవన్‌లో తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 క్యాలెండర్‌ను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ జీవితకాలం ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేసి ఉద్యోగ విరమణ అనంతరం వృద్ధాప్య భద్రత అవసరమన్నారు.ప్రభుత్వం తన బాధ్యతగా తీసుకొని తప్పనిసరిగా పెన్షన్ అందజేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావించి ఆ దిశగా కట్టుబడి ఉందన్నారు.అందులో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం రాజస్థాన్,చత్తీస్‌ఘడ్,హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో సిపిఎస్ విధానాన్ని రద్దు చేసిందని జీవన్‌రెడ్డి గుర్తు చేశారు.కార్పొరేట్ సంస్థల మేలుకోసమే సిపిఎస్ విధానం వచ్చిందని ఉద్యోగుల మేలుకోసం కాదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్‌పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా పాత పెన్షన్ పునరుద్ధరణ తొందరలోనే చేస్తామని జీవన్‌రెడ్డి తెలిపారు.సిపిఎస్‌తో 19 ఏండ్లుగా ఇబ్బందులు పడుతున్న రెండు లక్షల ఉద్యోగులకు కొత్త సంవత్సర కానుకగా పాత పెన్షన్ పునరుద్ధరణకు కృషి చేస్తానని చెప్పిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేష్,జిల్లా కోశాధికారి గొల్లపల్లి మహేష్‌గౌడ్,రాష్ట్ర ఉపాధ్యాక్షులు మ్యాన పవన్‌కుమార్‌లు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వీరబత్తిని శ్రీనివాస్,సందుపట్ల రమేష్,బండారి సతీష్,కొంతం నగేష్,కెశెట్టి నవీన్,అనుమండ్ల నరేందర్,నాంపెల్లి హరికృష్ణ,కొత్త వంశీ,గుండా శ్రావణ్,భక్తుల రమేష్,సిర్ర శ్రీనివాస్,ఎగ్యారపు వెంకటేష్, మహేందర్, అపెక్స్ హాస్పిటల్ యాజమాన్యం రమేష్,రవి, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## భరోసా సెంటర్ యందు
## తాత్కాలిక ప్రాతిపదికన ఎంపిక కోసం దరఖాస్తులు



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** అదనపు డైరెక్టర్ ఆఫ్ పోలీస్,ఉమెన్ సేఫ్టీ వింగ్, (షీటీమ్స్, భరోసా), తెలంగాణ,హైదరాబాద్ వారి ఆదేశాలు మేరకు జగిత్యాల జిల్లాలో కొత్తగా ఏర్పాటు కాబోతున్న భరోసా సెంటర్ యందు తాత్కాలిక ప్రాతిపాదికన ఎంపికకోసం ఆసక్తి గల వారు ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ కోరారు. కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియమాకం కొరకు భరోసా సెంటర్ జగిత్యాలలో కౌన్సిలర్ కం సెంటర్ కో ఆర్డినేటర్ (01 పోస్ట్),లీగల్ సపోర్టింగ్ పర్సన్ (01) పోస్ట్) సపోర్టు పర్సన్ (01 పోస్ట్) గా పని చేయుటకు సర్వీస్ రెగ్యులరైజేషన్ హక్కులు లేకుండా కాంట్రాక్టు ప్రాతిపదికన తగిన మహిళా అభ్యర్థుల నుండి ధరఖాస్తులు కోరడమైంది.ఈ ఉద్యోగ నియామకాలు ఒక సంవత్సరం కాల వ్యవధి కొరకు మాత్రమే.అదే కాల వ్యవధి ఆవశ్యకత,బడ్జెట్ ప్రకారం ప్రతి సంవత్సరం పొడగించబడుతుంది. బయోడేటా,ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్, ఎక్స్పీరియెన్స్ సర్టిఫికేట్ అడిగిన పత్రాలు అన్ని వెబ్‌సైట్‌లో ధరఖాస్తు చేసుకోగలరు.కౌన్సిలర్ కం సెంటర్ కో ఆర్డినేటర్, లీగల్ సపోర్టింగ్ పర్సన్, సపోర్టు పర్సన్ లకు ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జిఎంలు



**రామగిరి-ప్రభాతవార్త:** నూతన సంవత్సరం సందర్భంగా ఆర్జీ-3 జీఎం కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్జీ-3 జీఎం ఎన్.సుధాకర్ రావు, ఏపిఏ జీఎం కే.వెంకటేశ్వర్లు తో కలిసి కేక్ కట్ చేసి జీఎం కార్యాలయ అధికారులకు, ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రుద్రంగిలో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్

రుద్రంగి ప్రభాతవార్త :



రుద్రంగి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలోని చర్చ్‌లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై క్రైస్తవులతో కలిసి ప్రార్థనలు చేసి కేక్ చేసి సంబరాలు జరుపుకు న్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ యేసు ప్రభు దీవెనలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. తన గెలుపు కోసం చర్చ్‌లో ప్రార్థనలు చేసిన పాస్టర్లకు, క్రైస్తవులకు కృత తలు తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన నంద్యాడపు బుచ్చి మల్లయ్య గుండెపోటుతో, గడ్డం రాజవ్వ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాలను నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తర్రె ప్రభలత, నాయకులు తర్రె మనోహర్, సామ మోహన్‌రెడ్డి, యాదయ్య, అభిలాష్, గుగ్గిల వెంకటేష్, గంధం మనోజ్, ఇప్ప మహేష్, పూదరి శ్రీనివాస్,తర్రె లింగంలతో పాటు పాస్టర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.

# 48రోజుల పాటు దిగ్విజయంగా జరిగిన మహా అన్నదాన కార్యక్రమం

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ),




ప్రభాతవార్త:

ఉత్తర తెలంగాణ ప్రాంతంలో అపర శబరిమలైగా పేరుగాంచిన కరీంనగర్ జిల్లా జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఈ యేడు సిల్వర్ జుబ్లీ ఉత్సవాలు మండలపూజ మహోత్సవాలతో పాటు నవంబర్ 16వ తేది నుండి జనవరి 1వ తేది వరకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిత్యం కన్నుల పండుగగా జరిగాయి. ఆల యంలో నిత్యం గణపతి హోమం, అష్ట దశాభిషేకాలతో పాటు 400-500 వరకు నిత్యం దీక్షలు స్వీకరించిన అయ్యప్ప స్వాములకు మహాఅన్నదాన కార్యక్రమాలు 48రోజుల పాటు ఘనంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు గుడవర్తి శ్రీనివాసశర్మ ఆధ్వ ర్యంలో మండలపూజ మహోత్సవాలు వైభవంగా జరిగాయి. పట్టణంలో పంబ ఆరాట్టు ఉత్సవంతో పాటు పలుమార్లు ఆలయంలో మహాపడిపూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని దాతలతో పాటు సుధూర ప్రాంతాలలో ఉన్న దాతలు అయ్యప్ప స్వాములకు నిత్యం మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు వందల సంఖ్యలో దాతలు ఆర్థికంగా చేయుతనిచ్చారు. మార్చి మాసంలో ఆలయంలో 25 వసంతాలు పూర్తయిన సందర్భంగా మహా కుంభాభిషేకం కార్యక్రమం నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు సిరిమల్లె జయేందర్ గురుస్వామి తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ప్రత్యేక హోమాలు, కుంభాభిషేకాలు, ప్రత్యేక కార్యకలాపాలు బ్రహ్మశ్రీ డాక్టర్ చంద్రమౌళి గురుస్వామి, వెంకటేష్ శర్మ గురుస్వామి, గుడవర్తి శ్రీనివాస్‌శర్మల ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నట్లు జయేందర్ గురుస్వామి తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి 48రోజుల పాటు చేయుతనిచ్చే దాతలకు జయేందర్ గురుస్వామి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కొత్త సంవత్సరానికి అయ్యప్ప పడి ముట్టించి స్వాగతం పలికిన స్వాములు

**రైతులకు, జవాన్లకు పడిపూజ అంకితం చేసిన ప్రధానతంత్రి వెంకటేష్‌శర్మ..**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కోటి ఆశలతో.. కొత్త బాధ్యలతో 2024 కొత్త సంవత్సరానికి అర్ధరాత్రి 12.01నిమిషాలనికి అయ్యప్ప స్వామి పడి ముట్టించి, కొత్త సంవత్సరానికి స్వాగతం పలికిన వందలాది మంది అయ్యప్ప స్వాములు జమ్మికుంట పట్టణం సమీపంలో మొట్లపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి శబరిమలై అయ్యప్ప స్వామి ఆలయంలో సంవత్సరానికి ఒకరోజు ప్రత్యేకంగా పూజలు నిర్వహించే బ్రహ్మశ్రీ డాక్టర్ చంద్రమౌళి గురుస్వామి పుత్రుడు ప్రధాన తంత్రి వెంకటేష్‌శర్మ ఆధ్వర్యంలో నాలుగు గంటల పాటు అయ్యప్ప స్వామి మహాపడిపూజ కన్నుల పండుగగా భక్తి శ్రద్దలతో నిర్వ హించారు. మొట్ల పల్లి గ్రామా నికి చెందిన సామాల ప్రతాపరెడ్డి గురుస్వామి తన 18వ శబరి యాత్ర సందర్భం గా పడిపూజ మహో త్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట, కమ లాపూర్, ఇల్లందకుంట, వీణ వంక, హుజురాబాద్ మండలాల నుండి అయ్యప్ప స్వాములు వందల సంఖ్యలో హాజరై య్యారు. వెంకటేష్ శర్మ ప్రధానతంత్రి కేరళ తాంత్రిక పూజ విధాన పరంగా శాస్త్రోక్తంగా స్వామి వారికి అష్టదశాభిషేకాలు పుష్పాభిషకాలు ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాములు అరటిచెట్ల కాడలతో 5రకాల మంటపాలను వేసి, సప్తవర్ణ పుష్పాలతో.. మంటపాలను దేదివ్య మానంగా అలంకరించారు. అర్ధరాత్రి కొత్తసంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేద మంత్రోశ్చరణల మధ్య 18మెట్లకు పడిముట్టించి, ముక్కోటి దేవతలను స్వాగతం పలికారు. గ్రామీణ ప్రాంతంలో ప్రకృతి పరంగా లభించిన అరటి దొప్పలు, సప్తవర్ణాల పుష్పాలతో ప్రకృతిని కళ్లకు కట్టినట్లు ఏర్పాటు చేసిన పడిపూజ ప్రాంగణాన్ని చూసిన భక్తులు మంత్రముగ్దులు అయ్యారు. ప్రధానతంత్రి వెంకటేష్‌శర్మ మాట్లా డుతూ ఈ పవిత్రమైన దైవ కార్యాన్ని వ్యవసాయం ద్వారా మట్టిలో మాణిక్యంలా ఉంటూ సమా జానికి అన్నం పెడుతున్న రైతన్నలకు దేశసరిహద్దుల్లో ఎముకలు కొరికే చలిలో దేశభద్రతకు అహర్నిశలు కష్టప డుతున్న జవాన్ లకు (సైనికులకు) ఈ పడి పూజను అంకిత మిస్తు న్నట్లు వెంకటేష్‌శర్మ ప్రకటిం చారు. ఈ దైవ కార్యంలో వందలాది మంది దీక్షలు స్వీకరించిన స్వాములు, మహిళలు, పిల్లలు అధిక సంఖ్యలో హాజరైనారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వాములు మామిడాల మనోహర్‌గురుస్వామి, ఎనిమిండ్ల గురుస్వామి, సామాల సంజీవరెడ్డి గురుస్వామి, మధు గురుస్వామి, వెంకటరెడ్డి గురుస్వామి, జగదీశ్వర్ గురుస్వామి, అశోక్ గురుస్వామి, ఎల్లారెడ్డి గురుస్వామిలతో పాటు వందలాది మంది స్వాములు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త

# రైతులు సేంద్రియ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంబించాలి

**- ప్రొఫెసర్ డాక్టర్ గోపాల్ రెడ్డి**

జమ్మికుంట, ప్రభాత వార్త:



రైతులు సేంద్రియ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంబించి నేలను, మానవుని ఆరోగ్యాన్ని ఏకకాలంలో కాపాడుకోవాలని జిఎన్ఎస్ ప్రెసిడెంట్ కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ ఉప కులపతి ప్రొఫెసర్ డాక్టర్ గోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం దివంగత పరిపాటి జనార్దన్ రెడ్డి జయంతి సందర్భంగా జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో సేంద్రియ ప్రకృతి వ్యవసాయం పై రైతులకు రైతు ఉత్పత్తిదారుల సభ్యులకు వ్యవసాయ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిఎన్ఎస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో రైతులు పంటలను కాపాడుకోవాలని అధిక దిగుబడులు తీయడానికి మోతాదుకు మించి క్రిమిసంహారక రసాయన కలుపు నివారణ రసాయనాలను, ఎరువులను వేయడం జరుగుతుందని, దాని వలన నేల యొక్క సారం తగ్గడమే కాకుండా మానవుని యొక్క ఆరోగ్యం పై ప్రభావం చూపుతుందని ఆయన తెలిపారు. నేల ఆరోగ్యం, గాలి ఆరోగ్యం, నీటి ఆరోగ్యం, మానవుని ఆరోగ్యం కాపాడడం మన అందరి బాధ్యత అని ఆయన తెలిపారు. సుస్థిర వ్యవసాయం రానున్న కాలంలో ముఖ్య భూమిక పోషిస్తుందని, దాని వలన రైతులు ముందుగానే ఆ దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ రామ్ రెడ్డి, పి. విజయ్ గోపాల్ రెడ్డి, దుర్గా ప్రసాద్, సత్యనారాయణ రెడ్డి, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులు, వ్యవసాయ విద్యార్థులు, కృషి విజ్ఞాన కేంద్రం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు..

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తుమ్మేటి సమ్మిరెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలు, యువకులు రోజు వ్యాయామం చేసి వాకింగ్ చేసి ఆరోగ్యం కాపాడుకోవాలని ఆయన కోరారు. నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పోల్సాని సమ్మారావు, బచ్చు భాస్కర్, వీరు తిరుపతి, కనకం తిరుపతి, నక్క సత్యం, పున్నం శ్రీనివాస్, ఎండి. సలీం తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా న్యూఇయర్ వేడుకలు




ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారపు సదయ్య ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. క్లబ్ ఆవరణంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ సభ్యులకు స్వీట్స్ బాక్సులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజేఐజేయు హన్మకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, సీనియర్ జర్నలిస్టులు మదన్‌మోహన్, కొండల్‌రావు, బిఆర్ లెనిన్, గడ్డం కేశవమూర్తి, మెండు రవీందర్, గాడిపల్లి మదు, కక్కెర్ల అనిల్, కంకణాల సంతోష్, నూటంకి ప్రభాకర్, ఆర్విప్రసాద్, రాజనాల శ్రీనివాస్, సాయిరెడ్డి, గోపి, పొగాకుల అశోక్, రజనికుమార్, అనుముల ప్రభాకర్, రామకృష్ణచారి, రవీందర్, నాగరాజు, బరుపటి సంపత్, మట్ట దుర్గాప్రసాద్, గజ్జి సురేష్, ప్రెస్‌క్లబ్ కోశాధికారి బొల్ల అమర్, వైస్ ప్రెసిడెంట్లు గోకారపు శ్యాం, బొడిగె శ్రీను, దుర్గా ప్రసాద్, అల్లం రాజేశ్‌వర్మ, యంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీలు సంపెట సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్, వలిశెట్టి సుధాకర్, కార్యవర్గ సభ్యులు వీరగోని హరీష్, అంజి, అంజనేయులు, దిలీప్, సంజీవ్ పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన జంగా రాఘవరెడ్డి



ప్రభాతవార్త- బాలసముద్రం:
పశ్చిమ నియోజకవర్గం 29వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు శ్వేత కూతురి పుట్టిన రోజు వేడుకలోల డిసిసిబి మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు కట్ల శ్రీనివాసరావు, హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రేపల్లె రంగనాథ్, హనుమకొండ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కొలిపాక గణేష్, 63వ డివిజన్ ప్రెసిడెంట్ మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వై. భాస్కర్, గోవింద్, నాగరాజు, రతన్‌బ్రహ్మం, పుల్ల వీరమని, ఇస్సాక్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి క్యాలెండర్ ఆవిష్కరణ



పరకాల, జనవరి 1, ప్రభాతవార్త
పద్మశాలి సంఘం తరుపున రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను పరకాల పోపా అధ్యక్షుడు డాక్టర్ పోతాని రాజేశ్వరప్రసాద్ ఆవిష్కరించారు. సోమవారం పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు బూసాని దయాకర్ ఆధ్వర్యంలో స్థానిక పద్మశాలి భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేశ్వర పద్మశాలీలు సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా విద్యాపరంగా ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతూ భావితరాలకు స్పూర్తి దాయకరంగా ఉండాలని, ముఖ్యంగా యువత అన్ని రంగాల్లో ముందుండాలని పేర్కొన్నారు. పరకాల పట్టణంలో భక్తమార్కండేయ ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాచర్ల అశోక్, దుంపేటి నాగరాజు, రాచర్ల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, క్యాతం సమ్మయ్య, దార్న కుమారస్వామి, పరమేష్, రమేష్, రఘు, రాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షునిగా తాళ్లపెల్లి రాజుగౌడ్



పరకాల, జనవరి 1, ప్రభాతవార్త
జాతీయ బీసీ సంక్షేమ సంఘం పరకాల పట్టణ అధ్యక్షునిగా తాళ్లపల్లి రాజుగౌడ్‌ను నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పూజారి సాంబయ్యగౌడ్ తెలిపారు. రాజుగౌడ్ గత పది సంవత్సరాలుగా బీసీ సంక్షేమ సంఘంలో బీసీ ఉద్యమంలో బీసీ సమస్యల పరిష్కారంలో క్రియాశీలంగా పనిచేసినందున అతని సేవలను గుర్తించి పట్టణ అధ్యక్షుడిగా అవకాశం కల్పిస్తున్నట్లు తన ఉత్తర్వులో పేర్కొన్నారు. బీసీ సంక్షేమ సంఘంను పరకాల పట్టణంలో బలోపేతానికి కృషి చేస్తారని ఆశిస్తున్నట్టు సాంబయ్యగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా రాజుగౌడ్ మాట్లాడుతూ పట్టణ అధ్యక్షునిగా నన్ను నియమించినందుకు హన్మకొండ జిల్లా అధ్యక్షుడు సాంబయ్యగౌడ్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొత్తపెల్లి రవి, బొచ్చు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు



చెన్నారావుపేట, జనవరి 1, ప్రభాతవార్త
నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం కలిశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండలానికి సంబందించిన అభివృద్ధి సమస్యలపై ఎమ్మెల్యేకు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్‌యాదవ్, సాదు మధుసూధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్టీసెల్ మండల ఉపాధ్యక్షులు గుగులోతు నాని, యూత్ నాయకులు లక్క విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నాయినికి శుభాకాంక్షలు తెలిపిన టిఎన్‌జీవోస్

ప్రభాతవార్త- సుబేదారి:



హనుమకొండ జిల్లా టీఎన్‌జీవోస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో ఉద్యోగులు, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని మనస్పూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కేంద్ర సంఘం నాయకులు, శ్యామ్‌సుందర్, కత్తి రమేష్, రామునాయక్, లక్ష్మి, ప్రసాద్, సలీం, సురేష్, శ్రీనివాస్, రాజీవ్, ప్రణయ్, పృధ్వి, ప్రణీత్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డేవిస్ కార్నర్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రభాతవార్త-సుబేదారి:



హనుమకొండలోని కేయూ జంక్షన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన డేవిస్ కార్నర్ రెస్టారెంట్‌ను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి తౌటమ్ రవీందర్, వరంగల్ పశ్చిమ ఓబీసీ డిపార్టుమెంట్ వైస్ చైర్మన్ నల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన నెట్‌బాల్ అసోసియేషన్



ప్రభాతవార్త- సుబేదారి:
హనుమకొండ జిల్లా గ్రంధాలయంలో నెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒలంపిక్ అసోసియేషన్ అధ్య క్షులు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అజీజ్‌ఖాన్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కందుల సృజన్‌కుమార్, సెక్రటరి లిల్లీ ఫ్లోరెన్స్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఖోఖో సెక్రటరీ శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో ఎస్ఆర్ఎస్పి కాలువ మరమ్మతులు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :





ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చొరవతో ఎస్ఆర్ఎస్పి కాలువ మరమ్మతులు చేపట్టినట్లు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్ అన్నారు. పెద్దపల్లి మండలం గుర్రంపల్లె నుంచి కాల్వశ్రీరాంపూర్ మండలం ఎదులాపూర్ వరకు డి.83 ఉపకాల్వ 22 ఆర్ ఎస్ డి 4 కాలువ పూర్తిగా చెడిపోయి ఎస్ఆర్ఎస్పి కాలువ నీరు ఇదులాపూర్‌తో పాటు పలు గ్రామాల రైతుల పంటలకు సాగునీరందక ఇబ్బంది పడుతున్న విషయాన్ని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు రెండు ఎక్స్ వేటర్స్ ద్వారా ఎస్ఆర్ఎస్పి కాలువతో ఉన్న చెత్తను,మట్టిని తొలగిస్తున్నట్లు సారయ్యగౌడ్ తెలిపారు. కాలువ చెత్త మట్టి తొలగించడంతో పాటు కాలువకు అక్కడక్కడ సిమెంటు పగలు ఏర్పడ్డాయని వాటిని కూడా మరమ్మత్తులు చేపిస్తామని అన్నారు. వారం రోజుల్లో ఇదులాపూర్ వరకు డి 83 ఎస్సా రెస్పీ కాల్వ ద్వారా రైతులకు సాగునీరు అందించి యాసింగి పంటలను ఆదుకుంటామన్నారు. ఎన్నో ఏళ్లుగా పూడికతో నిండిపోయిన ఎస్ఆర్ఎస్పి కాలువ మరమ్మతులు చేయిస్తున్న ఎమ్మెల్యేకు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, సర్పంచ్ మందరమ వెంకన్న,డైరెక్టర్ కొత్తూరు మొండయ్య, మాజీ కో ఆప్షన్ నెంబర్ కలిముద్దీన్,ఎండి మునీర్,అటికం శంకర్,పనాస మల్లయ్య, మోహన్‌రెడ్డి,హరీష్,మెట్టు శ్యామ్,గొర్ల దేవేందర్,సుధాకర్,అరకటి సదయ్య, దార సదానందం,సుమన్,రమేష్‌గౌడ్,జక్కుల సురేష్, నేదునూరి అకిలేష్,అనూష మోహన్‌రెడ్డి,రానవేన రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

# మీనాక్షి హాస్పిటల్ క్యాలెండర్ ఆవిష్కరణ

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో కరీంనగర్ నగరంలోని మీనాక్షి సూపర్ స్పెషాలిటీ క్రిటికల్ కేర్ ఆసుపత్రి యాజమాన్యం రూపొందించిన 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ మేరకు ఆలయ ప్రధాన అర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి శ్రీబాష్యం నవ్యకుమార్‌లు కౌన్సిలర్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, తెలుగుబాషా పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర అద్యక్షులు సంబోజి శేఖర్ తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జ్ఞాన సరస్వతి అమ్మవారి ముందు క్యాలెండర్‌లను ఉంచి వేద పండితుల చేత పూజ చేయించి నిర్వహకులకు క్యాలెండర్‌లను అందజేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులు సత్వరం కోరుకుని వారు ఆయురారోగ్యాలతో ఉండాలని వేద పండితులు ఆశీర్వాచనాలను అంద జేశారు. యాజమాన్యం ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని దీవించారు. మానవ దైనందిన జీవితంలో క్యాలెండర్ క్రీయశీలక పాత్ర అన్నారు. మనం నిత్య జీవితంలో గుర్తుంచుకోవల్సిన కొన్ని తేదీలను క్యాలెండర్ ద్వారా మననం చేసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో సుమారు 200 మందికి పైగా భక్తులకు మీనాక్షి క్యాలెండర్‌లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మీనాక్షి ఆసుపత్రి క్రిటికల్ కేర్ ప్రధాన వైద్యులు శ్రీ రామోజు రవికుమార్, సధానందం, ఇంచార్జీ ఎడ్ల శ్వేత కిషోర్ దంపతులు ఆలయ అమ్మగారు సింహచలం శశికళ, శ్రీబాష్యం శరణ్‌ప్రియ, దీకొండ మారుతి, పలువురు భక్తులు పాల్గొన్నారు.



## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించి మని ప్రైజ్ ప్రధానం చేసిన నల్ల

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన బట్టు సంతు,శ్రావణ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన పెద్దెల్లి భాగ్య స్మారక క్రికెట్ గ్రామస్థాయి టోర్నమెంట్‌కి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు మొదటి బహుమతి 5000 రూపాయలు,రెండవ బహుమతి 2,5000 రూపాయలు అందజేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్‌రెడ్డి,ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పూరెళ్ళ గంగయ్య,మద్దెల నరేష్,గుండు చంద్రమౌళి,మామిడిపల్లి శేఖర్,శిపెల్లి గంగరాజ్,మల్లారపు రాజు,నరేందర్, నరేష్,క్రిష్ట, శంకర్,నరేష్‌తో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చింతకుంటను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఏసిపి

ఎలిగేడు,ప్రభాతవార్త :



పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును సోమవారం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని ఆయన స్వగృహంలో పెద్దపల్లి ఏసిపి ఎడ్ల మహేష్ పెద్దపల్లి సిఐ అనిల్ కుమార్ సుల్తానాబాద్ సిఐ జగదీష్,జూలపల్లి ఎస్సై ఏ.వెంకటకృష్ణలతో పాటు నియోజకవర్గ ఎస్సైలు కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## గుడేటి రెడ్డి సంఘం అధ్యక్షులుగా ప్రకాష్ రెడ్డి ఎన్నిక

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం ముత్యంపేట గుడి సంఘం అధ్యక్షులుగా సంత ప్రకాష్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం జరిగిన సంఘ సభ్యుల సమావేశంలో ప్రస్తుతం అధ్యక్షునిగా కొనసాగుతున్న ప్రకాష్ రెడ్డిని రెండవ సారి కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. కాగా ఉపాధ్యక్షుడిగా నేరేళ్ళ జలంధర్ రెడ్డి, కార్యదర్శిగా సింగిరెడ్డి లచ్చి రెడ్డితో పాటు మరో పదిమంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నిక య్యారు.



# చొప్పదండి వార్త




## పేకాట ఆడుతున్న వారిపై కేసు నమోదు

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణ శివారులోని ఒక టెంట్ హౌస్‌లో పేకాట ఆడుతున్నారని సమాచారం అందడంతో ఎస్సై ఉపేంద్రచారి శివారులోని టెంట్‌హౌస్‌ను తనికి చేయగా నలుగురు వ్యక్తులు పట్టుబడ్డారని తెలిపారు. నలుగురి వ్యక్తులనుండి 16400 రూపాయల నగదును పంచులు సమక్షంలో స్వాదీనం చేసుకున్నామని తెలిపారు. ఆ నలుగురిపై కేసు నమోదు చేసామని ఎస్సై తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణి

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణి చేశారు. ఈ మేరకు జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మెన్ చొప్పదండి 6వ వార్డు కౌన్సిలర్ వడ్లూరి గంగరాజు జన్మదినం సందర్భంగా 6వ వార్డుకు చెందిన పలువురు నాయకులు రోగులకు పండ్లను పంపిణి చేశారు. అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు అద్యక్షులు వడ్లూరి వెంకటస్వామి, పట్టణ ఉపాధ్యాక్షులు వడ్లూరి శ్రీనివాస్, యువజన అద్యక్షులు వడ్లూరి జాని, కల్లెపల్లి హరీష్, కొత్తూరి అంజయ్య, పెరిక రాజు, గడ్డం హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మానకొండూర్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో నూతన సంవత్సర వేడుకలను మండల ప్రజలు యువకులు ఘనంగా జరుపుకున్నారు. యువకులు కేక్ కట్‌చేసి, టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. నృత్యాలు చేస్తూ కేరింతల మధ్య గత సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## చెంజర్ల గ్రామ కుమ్మరి సంఘం నియామకం

మానకొండూర్, ప్రభాతవార్త :





మండల పరిధిలోని చెంజర్ల గ్రామ కుమ్మరి సంఘం నూతనంగా ఎన్నుకున్నట్లు సోమవారం తెలిపారు. చెంజర్ల గ్రామం కుమ్మరి సంఘం అధ్యక్షుడు వరుకోలు సదా నందం, ఉపాధ్య క్షుడు వరుకోలు రాకేష్, క్యాషి యర్ వరుకోలు శంకర్, ప్రధాన కార్యదర్శి వరుకోలు సంపత్, గౌరవ అధ్యక్షుడు బాలయ్య, కార్యదర్శి వరుకోలు శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నానియామకానికి సహకరించిన సంఘం నాయకులకు ఉపాధ్యక్షుడు వరుకోలు రాకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## కెటిఆర్‌ను కలిసిన మాజీ మంత్రి రాజేశంగౌడ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ సీనియర్ మంత్రి గొడిసెల రాజేశంగౌడ్,వారితో పాటు చొప్పదండి మాజీ ఎమ్మెల్యే కోడూరి సత్యనారాయణగౌడ్ ఉన్నారు.

# రాజస్థాన్‌లో జగ్గారావుపల్లి వాసి, ఆర్మీ జవాన్ మృతి

**వేములవాడ, ప్రభాతవార్త.**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం జగ్గారావుపల్లి గ్రామంకు చెందిన సిఐఎస్ఎఫ్ సెంట్రల్ ఇండస్ట్రీస్ సెక్యూరిటీ ఫోర్స్‌లో విధులు నిర్వహిస్తున్న చాడా శివ కుమార్ (23) ప్రమాదవశాత్తు కింద పడటంతో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. స్థానిక బంధువులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం శివ కుమార్ రెండేళ్ల క్రితం సిఐఎస్ఎఫ్‌లో ఉద్యోగం పొందాడు. రాజస్థాన్‌లోని డిలోలి 16వ బెటాలియన్‌లో డాక్యుమెంటరీ సెక్యూరిటీగా విధులు నిర్వహిస్తున్నాడు. 2023లో దసరా పండుగ సందర్భంగా స్వగ్రామానికి వచ్చిన శివ కుమార్ పండుగ అనంతరం తిరిగి విధులకు వెళ్లాడు. ఇటీవల తెలంగాణలో నిర్వహించిన కానిస్టేబుల్ పరీక్షల్లో అర్హత సాధించినప్పటికీ శిక్షణకు సమయం ఉండటంతో తిరిగి విధులకు వెళ్లాడు. డిసెంబర్ 16, 2023న ప్రమాదవశాత్తు కింద పడటంతో తలకు బలమైన గాయాలు అయ్యాయి.



గమనించిన అధికారులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కోమాలోకి వెళ్లడంతో చికిత్స పొందు శివ కుమార్ ఈ రోజు మృతి చెంది నట్లు అక్కడి అధికారులు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. శివ కుమార్ తండ్రి గోపాల్ రెడ్డి వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి పొందిన భాగ్యమా తల్లి గృహిణి, శివ కుమార్ అన్న గంగారెడ్డి సిరిసిల్లలో ఎఆర్ కానిస్టేబుల్‌గావిధులు నిర్వహిస్తున్నారు. శివ కుమార్ మృతితో గ్రామంలో విషాదం చోటు చేసుకుంది.

## ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండాలి

– ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**చందుర్తి, ప్రభాతవార్త.**

ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో చర్చిలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఆది శ్రీనివాస్ సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చ్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం క్రైస్తవులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తన గెలుపు కోసం చర్చ్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేసి పాస్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని



కోరారు. యేసు క్రీస్తు ప్రభువు దీవెనలు ప్రజలందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి నాగం కుమార్, సర్పంచ్ లింగంపల్లి సత్తయ్య, నాయకులు పొద్దు పొడుపు లింగారెడ్డి, అంచ రామ్ రెడ్డి, లాండే తిరుపతి, సత్తయ్య, గసికంటి ప్రభాకర్, ఎనగంటి శంకర్ తదితరులున్నారు.

## రాజన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, ప్రభాతవార్త.**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకుల ఆశీర్వచనం ఇవ్వగా, ఆలయ పర్యవేక్షకులు తిరుపతి రావు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు తూము మధు, బింగి మహేష్, ఆలయ అధికారులున్నారు.

## యాదవ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

మేజర్ గ్రామ పంచాయతీ ముస్తాబాద్ యాదవ సంఘంలో నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. యాదవ సంఘం నూతన అధ్యక్షునిగా ఎల్సాని దేవయ్య, ఉపాధ్యక్షుడి పెంజర్ల బాలెల్లు, ప్రధాన కార్యదర్శి దొరోగొల్ల బాలెల్లు, క్యాషియర్‌గా పేంజర్ల కల్యాణ్, సంయుక్త కార్యదర్శిగా అనమేని రాజు, కార్యవర్గ సభ్యులుగా దరమేని రాజు, మనుక ఉప్పలి, బండారి శ్రీకాంత్‌లను సంఘం పెద్దలు, సభ్యుల సమక్షంలో ఎన్నుకున్నారు.



## వేములవాడలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**వేములవాడ, ప్రభాతవార్త.**



వేములవాడ పట్టణంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆలయం ముందు కేక్ కట్ చేసి సంబురాలు జరిపారు. బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప్ రామకృష్ణ బిఆర్ఎస్ నాయకులు నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ నియోజక వర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని అన్నారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రితో మాట్లాడి పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు.

## ఎమ్మెల్యేగా కెటిఆర్ ఐదవ సారి గెలవడం పట్ల తిరుపతి మొక్కు తీర్చుకున్న ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

అసెంబ్లీ ఎన్నికల్లో కెటిఆర్ భారీ మెజారిటీతో గెలవాలని వెంకటేశ్వర స్వామికి మొక్కుకొని ఆ మొక్కును తీర్చుకోవడం కోసం బిఆర్ఎస్ నాయకులు, ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్ తిరుపతి వెళ్లి మొక్కులు చెల్లించి, కెటిఆర్‌పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారం చేపడుతుందని, కెసిఆర్, కెటిఆర్‌లతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని దేవేందర్ పేర్కొన్నారు.






## పురగిరి క్షత్రియ పెరిక సంఘం అధ్యక్షులుగా దివాకర్

**చందుర్తి, ప్రభాతవార్త.**



చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామ పురగిరి క్షత్రియ పెరుక సంఘం అధ్యక్షులుగా నల్లాపు దివాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామంలో సోమవారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా దివాకర్, ఉపాధ్యక్షులుగా ఏరువ మారుత, కోశాధికారిగా ఏరువ దేశరాజు, సలహాదారులుగా బుర్రి తిరుపతి, సంయుక్త కార్యదర్శిగా కోటి అనిల్, మెంగాని చంద్రయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తిరుపతి, కుల సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు దివాకర్ మాట్లాడుతూ పురగిరి క్షత్రియ పెరిక సంఘం అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని అన్నారు.

## పడమటి రెడ్డి సంఘం అధ్యక్షుడి బాల్‌రెడ్డి ఏకగ్రీవం

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**



పడమటి రెడ్డి సంఘం నూతన కార్యవర్గ సభ్యులను సంఘం సభ్యులు సమక్షంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా కుంబాల బాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా బద్ది పడిగె ప్రతాప్ రెడ్డి, క్యాషియర్‌గా ఏళ్ల భాస్కర్ రెడ్డి, రైటర్‌గా బద్దిపడిగె శ్రీనివాస్ రెడ్డి, సలహాదారులుగా తాళ్ల బాల్ రెడ్డి, బద్దిపడిగె బాల్ రెడ్డి, కార్యదర్శిగా సద్ది వెంకట్ రెడ్డి, ప్రచార కార్యదర్శిగా ఏళ్ల బాపు రెడ్డిలను ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను శాలువాతో సన్మానించి, ముస్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గడప గడపకు అయోధ్య రామమందిర్ అక్షింతల వితరణ

**వేములవాడ, ప్రభాతవార్త.**

సుమారు 500 సంవత్సరాల తరువాత శ్రీరాముడు పుట్టిన అయోధ్యలో భవ్య రామ మందిరం జనవరి 22వ తేదీన అయోధ్య రామమందిర్ తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రాణ ప్రతిష్ట జరుగుతుంది. అందులో భాగంగా పట్టణంలో గాయత్రి మాత గుడిలో ప్రత్యేక పూజలు జరిపించి మేళా, తాళాలతో భగవంత రావు నగర్‌లో అయోధ్య నుంచి వచ్చిన పవిత్ర అక్షింతలు, ఆహ్వాన పత్రిక, రాముని ఛాయా చిత్రం గడప గడపకు అక్షింతల వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నేటి నుంచి జనవరి 15 వరకు జరుగుతుందని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మహిళలు, యువకులు, వివిధ పార్టీల నాయకులు, విశ్వ హిందూ పరిషత్ నాయకులు, రామభక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఆలయ నిర్మాణంకై విరాళం అందజేత

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని వేంపల్లి పురాతన శివాలయం నిర్మాణంలో భాగంగా ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యం అవుతూ వి.వి.రావుపేట గ్రామానికి చెందిన లెజెండ్ యూత్ ఆధ్వర్యంలో రూ.10,016లను ఆలయ కమిటి సభ్యులకు విరాళం సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు కల్లెడ గంగాధర్, వేముల రాజశేఖర్, పెంబి మహేష్, గుగ్లావత్ రాజశేఖర్, వేముల చైతన్య, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర ఆలయం కింద ఘనంగా అన్నదాన కార్యక్రమం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని కొత్తదాంరాజ్‌పల్లి గ్రామంలో అత్యంత పురాతనమైన ఆలయం ఉమామహేశ్వర ఆయలం వద్ద ప్రతినెల మొదటి సోమవారం నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో భాగంగా బద్దం శ్రీనివాస్‌రెడ్డి-వనిత దంపతులు ఆలయంలో పూజ కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఇంటి వద్ద నిర్వహించిన అయ్యప్పస్వామి స్వామి పూజలో టిపిసిసి డెలిగెట్ కల్వకుంట్ల సుజిత్‌రావు హాజరై శ్రీనివాస్‌రెడ్డి దంపతులతో పాటు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరిత కమలాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ బట్టు లత గంగాధర్, అన్నదాన కమిటి సభ్యులు, గ్రామ నాయకులు, అయ్యప్ప స్వాములు, భక్తులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## మల్లాపూర్‌లో వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలంలోని సోమవారం అయ్యప్ప పడిపూజ మహోత్సం సోమవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గురుస్వామి వినోద్‌కుమార్ గ్రామంలోని దుర్గాదేవి స్వామి ముందు గణపతి, సుబ్రహ్మణ్యం, గంట, గౌరి, నవగ్రహ, శంకు, దివ్యపదునెట్టబడి పూజలు చేసి అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకాలు నిర్వహించి అష్టోత్తరపూజలు నిర్వహించారు.గురుస్వామి 18సార్లు సింహరాజు నరేష్ పడిపూజ నిర్వహించారు. పడిపూజ అనంతరం 18మెట్లు వెలిగించి నక్షత్ర హారతి ఇచ్చారు. నేరెడిగొండ శ్రీకాంత్, స్వాముల భజన కీర్తనలు అలరించాయి. స్వామియే శరణం అయ్యప్ప....శరణం శరణం అయ్యప్ప.....స్వామి శరణం అయ్యప్ప అంటూ వేతుల్లి ఆడారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ గురుస్వాములు సింహరాజు, మునిష్, నరేష్, పుప్పాల మహేష్, సిరిపురం రాజేష్, రాంప్రసాద్, రాచకొండ నర్సయ్య, దేవల్ల గోపి, లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా లింబాద్రి

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మెట్‌పల్లి పట్టణానికి చెందిన న్యాయవాది పుప్పాల లింబాద్రి సోమవారం నియమకమయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు నూతన అధ్యక్షుడు లింబాద్రి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పార్టీ బలోపేతమే లక్ష్యంగా పాటుపడతానని తెలిపారు. తన నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## మెట్‌పల్లి సిఐ, ఎస్సైలకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి సిఐ, ఎస్సైలను పోలీస్ స్టేషన్ కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం మర్యాదపూర్వంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు తిపిరెడ్డి అంజిరెడ్డి, యూత్ నాయకుడు బొడ్ల అనంద్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ప్రభుత్వ పదవుల్లో, పథకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలి

### తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక నాయకులు



హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 1 ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం నామినేటెడ్ పదవుల్లో అలాగే సంక్షేమ పథకాలలో తెలంగాణ ఉద్యమకారులకు సరైన ప్రాతినిధ్యం కల్పించివారిని గౌరవించాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక నాయకులు మేకల నాగేశ్వరరావు అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారుల నియోజకవర్గస్థాయి సమావేశం హుజూర్‌నగర్ పట్టణంలోనిరైస్ మిల్లర్స్ భవనంలో ఎడ్ల విజయ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం 250గజాల ఇంటి స్థలం కేటాయించి ఆరు హామీల్లో ఈ అంశాన్ని చేర్చాలన్నారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి పోలీస్ కేసులను, తహసిల్దార్ బైండోవర్ రికార్డులను ఆధారంగా చేసుకోవాలని కోరారు. ఉద్యమంలో పాల్గొని ఇటీవల అమరులైన కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. 2009 సంవత్సరం నుండి 2014వరకు ఎన్నో పోలీస్ కేసులను, బైండోవర్‌లను ఎదుర్కొని ఎన్నో ఇబ్బందులుపడ్డ వారి కుటుంబాలను ఆదుకోవాలనా న్నరు. అలాగే ఉద్యమసమయంలో కేసులు నమోదులేని నియోజకవర్గ మేధావి, విద్యార్థి, ఇతరవర్గా ల నేతలకు కూడా ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని కోరారు. ఉద యమకారులకు 250 గజాల ఇంటిస్థలంతోపాటు గృహనిర్మాణానికి రూ.10లక్షలు ఇవ్వాలని స్థానిక శాసనసభ్యులు, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వినతిప త్రం ఇవా వ్వలని సమావేశంలోనిర్ణయించారు. అనంతరం కార్యాచరణలో భాగంగా ఉద్యమకారుల నియోజకవర్గ కని వ్వనర్‌గా మేకల నాగేశ్వరరావును ఎన్నుకున్నారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ ఉ ద్యమకారులు దొడ్డా నర్సింహారావు, ఎడ్ల విజయ్, ముస్కుల చంద్రారెడ్డి, కాకి అజయ్, శీలం వీరయ్య, చిలకరాజు అజయ్‌కుమార్, పిండిప్రోలు కోటేశ్వరరావు,ఎం డి.లతీఫ్, కడియాల రామ కృష్ణ, చేపూరి అనంతరాములు, ఉమామహేశ్వరరావు, పచ్చిపాల ఉపేందర్, కోటిరెడ్డి, పాండునాయక్, దుండిగల నారాయణ తదితర లు పాల్గొన్నారు.

## కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిని కలిసిన డివిజన్ పోలీసులు

### నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన సిఐ, ఎస్ఐలు

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 1 ప్రభాతవార్త



హుజూర్‌నగర్‌లోని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో కోదాడ ఎమ్మెల్యే నలమాద పదా మ్మవతిరెడ్డిని సోమవారం హుజూర్‌నగర్ డివిజన్‌కు చెందిన సిఐ, ఎస్ఐలు, ఏఎస్ఐలు మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతిరెడ్డితో నూతన సంవత్సరం కేకను కట్ చేయించి అందరు కేక్‌తినిపిం చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ రామలింగారెడ్డి, హుజూర్‌నగర్ ఎస్ఐ ఎండి.జహంగీర్, గరిడేపలి ్ల ఎస్ఐ వెంకటరెడ్డి, చింతలపాలెం ఎస్ఐ సైదిరెడ్డి, మేళ్లచెరువు ఎస్ఐ సురేష్‌యాదవ్, మఠంపల్లి ఎస్ఐ బాలకృష్ణ, నేరేడుచర్ల ఎస్ఐ పరమేష్, ఏఎస్ఐలు బలరాంరెడ్డి, లింగారెడ్డిలు ఉన్నారు

## అయోధ్య అక్షింతలు పంపిణీ



మిర్యాలగూడ, జనవరి 1 ప్రభాతవార్త

అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ నుండి వచ్చిన అక్షింతలను ట్రస్ట్ సభ్యులు సోమవారం మిర్యాలగూడలో పంపిణీ చేశారు. పట్టణంలోని 48 వార్డుల్లో ఈనెల 15 వరకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. జనవరి 22న అయోధ్యలో బాలరాముని(రాంలల్లా) విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ అనంతరం పూజా చేసి వాటిని తలమీద చల్లు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గూడూరు శ్రీనివాస్, గంజి సుధాకర్, ఉమాకర్‌రెడ్డి, సుధాకర్, కరుణాకర్, రాంకుమార్, కిరణ్, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి ద్వారా రాణించాలి

నూతనకల్, జనవరి 1, ప్రభాతవార్త:



యువత ప్రభుత్వ ఉద్యోగం కొరకు ఎదురు చూడకుండా తమ అభిరుచుల మేరకు స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని నూతనకల్ ఎంపీటీసీ 2 పన్నాల రమా మల్లారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో చిప్పలపల్లి ప్రణీత ఏర్పాటు చేసిన కిరాణా దుకాణంను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు తమ అభిరుచి మేరకు స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని రాణించి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అందించే వివిధ పథకాలను కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిరెడ్డి మదుసుదన్‌రెడ్డి, ఎనిగ మదుసుదన్‌రెడ్డి, మొగుళ్ల వెంకన్న, మాచిరెడ్డి వెంకట్‌రెడ్డి, మారగాని మారయ్య, దరిపెల్లి శ్రీనివాస్, మొగుల్ల గోపాల్, బత్తుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 23మందికి ఉచిత కంటి శుక్ల శస్త్ర చికిత్సలు

**మంథని - ప్రభాతవార్త**

మంథని మండలంలోని పలు గ్రామాలకు చెందిన 23మందిని లయన్స్‌క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షుడు విజన్‌కేర్ జిల్లా చేర్మన్ పూదరి దత్తాగౌడ్ ఆధ్వర్యంలో వారిని సోమవారం కరీంనగర్ కంటి ఆసుపత్రికి కంటి శుక్లాల శస్త్రచికిత్స కోసం తరలించారు. రేకుర్తి కంటి ఆసుపత్రిలో వీరికి ఉచితంగా కంటి శుక్లా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తారని వీరికి రవాణాతో పాటు భోజన సౌకర్యం కల్పించ బడుతుందని దత్తాగౌడ్ తెలిపారు. కంటి ఆపరేషన్లను ఉచితంగా నిర్వహించిన రేకుర్తి కంటి ఆసుపత్రి వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుదార్తి సతీష్‌కుమార్, అబ్దుల్‌వాసీ. మేడగోని రాజమౌళిగౌడ్, కొత్త శ్రీనివాస్ గుప్త, అవినాష్, శంషీర్ తదితరులు పాల్గొన్నారు.



# మంథని వార్త

# 'విధి వంచితులకు' దాతల సాయం

**కోనరావుపేట,ప్రభాతవార్త:**



ఇంటి పెద్దను కొల్పోయి,గూడు లేక టెంట్ కింద నివాసం ఉంటున్న ఓ కుటుంబానికి తాము ఉన్నామని దాతలు ముందుకు వస్తున్నారు. వారికి తోచిన విధంగా ఆ కుటుంబానికి అండగా నిలుస్తున్నారు. ఆదివారం వార్త దిన పత్రికలో వచ్చిన 'విధి వంచితులు' అనే కథనానికి పలువురు దాతులు స్పందించారు. కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందని పిట్టల రమేష్ ఇటీవల రోడ్డుప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆ బాధిత కుటుంబం దయనీయస్థితిని చూసి పలువురు ఆర్థిక సాయంతో పాటు బియ్యం, నిత్యవసర వస్తువులను అందజేస్తున్నారు. అందులో భాగంగా కొలనూర్ గ్రామానికి చెందిన వీరబోయిన తిరుపతియాదవ్ రూ.3వేల నగదు, వీరబోయిన ఎల్లయ్య యాదవ్ రూ.500లు నగదు రమేష్ కుటుంబానికి అందజేశారు. అదేవిధంగా తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు బోయిన దేవరాజు రూ.10 వేలు నగదుతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందజేసి, ఆ కుటంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.తంగళ్లపల్లి మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జంగంపల్లి శేఖర్ 50 వేల కిలోల బియ్యాన్ని అందజేశారు. మరింతా మంది దాతులు ముందుకు వచ్చి, తల్లి పిల్లలకు అండగా నిలువాలని స్థానికులు కోరుతున్నారు.

# ఆనందోత్సాహాలతో కొత్త సంవత్సరానికి స్వాగతం

**మంథని - ప్రభాతవార్త**



కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ ఆదివారం మంథనిలో యువకులు, మహిళలు ఆనందోత్సాహాలతో గడిపారు.పలువురు డిజె సౌండ్స్‌తో నృత్యాలు చేశారు. మహిళలు కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. యువకులు రాత్రి 12గంటల తరువాత టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకుంటూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# నూతనోత్సహాంతో ముందుకు సాగాలి

**మంథని - ప్రభాతవార్త**



నూతన సంవత్సరంలో అందరు నూతనోత్సాహంతో ముందుకు సాగాలని ఫాస్టర్ వల్లూరి ప్రభాకర్ అన్నారు. సోమవారం పట్టణంలోని శ్రీపాదకాలనిలోని సియోను చర్చిలో నూతన సంవత్సర వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేశారు. అనంతరం మాట్లాడుతూ గడిచిన సంవత్సరంలోని చెడు అలవాట్లను వదిలేసి నూతన సంవత్సరంలో మంచి అలవాట్లతో ముందుకు సాగాలన్నారు. ఈ కారర్యక్రమంలో ఫాస్టర్లు పెంద్రు ప్రసన్న కుమార్, మంథని మార్కో, కలువల సామెల్, ఆజ్మీర దయరాజ్, గద్దల రాజేష్,ఇంటర్నేషనల్ మిషన్ ఇండియా కోశాధికారి అంకరి కుమార్, సంఘం పెద్దలు మంథని ప్రసాద్,అందె రమేష్, చింతకుట్ల ప్రేమ్‌కుమార్, దాసరి సదానందం,రామగిరి కుమార్, అంకరి ప్రకాష్,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కుంకుమ పూజలు

**కోనరావుపేట,ప్రభాతవార్త:**

కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. సోమవారం నూతన సంవత్సరం పురస్కరించుకోని మహిళలు స్వామి ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. స్వామి వారికి మహిళలు ప్రత్యేక పూజలు చేసి, కాట్న కానుకలు సమర్పించారు. అనంతరం వాటి పసుపు,కుంకుమలు చల్లంగా ఉంచాలని, పిల్ల,పాపలను కాపాడాలని వేడుకున్నారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదలు స్వీకరించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో అర్చకులు మంగళగిరి లక్ష్మయ్య, మంగళగిరి వేణులు ఉన్నారు.

# అయోధ్య రామయ్య అంక్షితలు శోభయాత్ర

## మంగళహారులతో స్వాగతం పలికిన భక్తులు

**కోనరావుపేట,ప్రభాతవార్త:**



అయోధ్య రామయ్య అంక్షితలను భక్తులు శోభయాత్రతో ఘనంగా జరుపుకున్నారు. సోమవారం కోనరావుపేట మండలం సుద్దాల,ధర్మారం, కొలనూర్ గ్రామాల్లో అయోధ్య రామయ్య అక్షింతలు చేరుకోగా వాటిని భక్తులు,ప్రజాప్రతినిధులు పురవీధుల్లో ఊరేగించారు. దీంతో భక్తులు మంగళహారులతో స్వాగతం పలికారు. భజనలు చేసుకుంటూ రామయ్యను తలచుకుంటూ భక్తి పాటలను ఆలపపించారు. అనంతరం వాటిని ప్రతి ఇంటికి పంపిణీ చేయనున్నట్లు నిర్వహకులు తెలిపారు. సుద్దాల గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో భక్తులు నూతన సంవత్సవరం సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి, స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఉప్పల దేవలక్ష్మి, గున్నాల అరుణ, ఎంపీటీసీలు కాశవేణి మమత,ప్రవీణ్, నాయకులు కాశవేణి మహేష్‌యాదవ్, కచ్చకాయల మహేష్, శంకర్,ప్రదీప్, గున్నాల లక్ష్మన్,మిర్యాల్‌కార్ బాలాజీ,అంబోజ లక్ష్మినారాయణ,సుంకరి పర్శరాములు,చిలువేరి కిషన్, తదితరులు ఉన్నారు.

# ఘనంగా చర్చిలో నూతన సంవత్సర వేడుకలు

**కోనరావుపేట,ప్రభాతవార్త**



కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో గుడ్ న్యూస్ బాప్టిస్ట్ చర్చిలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం కేక్ కట్ చేసి, ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ చల్మెడ లక్ష్మినరసింహారావు,ఎంపీపీ చంద్రయ్య,సెస్ వైస్ చైర్మన్ తిరుపతి,సర్పంచ్‌లు కదిరే శ్రీనివాస్,మంతెన సంతోష్,ఉపసర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్,నాయకులు రాఘవరెడ్డి, గోగు ప్రతాపరెడ్డి,పూడూరి ప్రవీణ్,సంతోష్, పాస్టర్ సోమయ్య తదితరులు ఉన్నారు.

# ప్రపంచ శాంతి కోసం ప్రార్థిద్దాం

**కోనరావుపేట,ప్రభాతవార్త:**



ప్రపంచ శాంతి కోసం ప్రతి ఒక్కరూ ప్రార్థించాలని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.సోమవారం కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో చర్చిలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల అభివృద్ధి చెందేలా కృషి చేస్తామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందేలా చేస్తుందన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే రెండు గ్యారంటీలు నేరవేర్చమాని, అందులో బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి విశేష స్పందన వచ్చిందన్నారు.. ప్రజలు మెచ్చె పాలన చేపడతామని, తెలంగాణలో కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధిలో దేశంలో నెంబర్‌వన్‌గా నిలుపుతామన్నారు. అనంతరం ఎస్సై అంజనేయులు నూతన సంత్సవరం సందర్భంగా కేక్ కట్ చేసి, ఆది శ్రీనివాస్‌కు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లయ్య, నీరటీ సంజీవ్, సాసాల రాజు,సుంకరిరెడ్డి, విజయ్, రమేష్,సుధాకర్,ఫాస్టర్ దావీద్‌లు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజెన్స్ సమాజ మార్గదర్శకులు

**- కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** సీనియర్ సిటిజెన్స్ సమాజ మార్గదర్శకులని కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్,పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖల ప్రతినిధులు ఆ సంఘాల రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషను కలిసి 2024 నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్స్,పెన్షనర్స్ అసోసియేషన్‌ల 2024 క్యాలెండర్‌లను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధులకు సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు అందిస్తున్న సేవలను అభినందించారు.అనంతరం హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్,వయోవృద్ధుల అప్పిలేట్ చైర్మన్ షేక్ యాస్మిన్ భాష ఆధ్వర్యంలో జగిత్యాల,కోరుట్ల,మెట్‌పల్లి ట్రిబ్యునల్ చైర్మన్‌లు నర్సింహమూర్తి,సోమ రాజేశ్వర్,దూలం మధులు సీనియర్ సిటిజెన్స్ కేసుల పరిష్కారంలో రాష్ట్రంలో నెంబవర్‌వన్‌గా నిలిచినందుకు అభినందనలు తమ అసోసియేషన్ తరపున తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్,పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్,ట్రెసా జిల్లా అధ్యక్షుడు ఎడి వకీల్,టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్,పెన్షనర్స్ జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్, సీనియర్ సిటిజెన్స్ జిల్లాప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యాక్షులు పిసి హన్మంత్‌రెడ్డి,ఎండి యాకూబ్,నాయకులు ప్రకాష్‌రావు, పి.అశోక్‌రావు, దేవేంధర్‌రావు, ఎండి ఎక్బాల్, కరుణ పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** నూతన సంవత్సరం 2024 సందర్భంగా జిల్లాలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో కేక్‌కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్.ఈ సందర్భంగా మాట్లాడుతూ గడిచిన సంవత్సరం పోలీస్ శాఖలో ఎన్నో నూతన ఒడవడికలను,అధునాతన,సాంకేతికతను అందించడమే కాకుండా సిబ్బంది యొక్క పూర్తిస్థాయి కార్య నిబద్ధతను ప్రదర్శించుటకు ఎంతో దోహదపడింది.ఈ నూతన సంవత్సరం కూడా జిల్లా పోలీస్ సిబ్బంది అదే శైలిలో వారి వారి విధులను నిర్వర్తిస్తూ జిల్లాలో నేర శాతాన్ని నియంత్రించి,బేసిక్ పోలీసింగ్ విధానాన్ని అవలంభిస్తూ,ప్రజలకు మరింత చేరువ అవ్వాలని సూచించారు.కొత్త సంవత్సరపు సందర్భంగా జిల్లా పోలీస్ యొక్క అన్ని విభాగాల్లో అన్ని స్థాయిలో అధికారులు,సిబ్బంది ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.గత సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన అధికారులను, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.రాబోవు ఎలక్షన్లకు కూడా అధికారులు సిబ్బంది సన్నద్ధంగా ఉండాలని సూచించారు. అనంతరం జిల్లాలో ఉన్న పోలీస్ అధికారులు,సిబ్బంది జిల్లా ఎస్పీకి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు భీమ్‌రావు, జనార్ధన్‌రెడ్డి, డిఎస్పీలు రవీంద్రకుమార్, రవీంద్రరెడ్డి, వెంకటస్వామి, సురేష్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్‌రావు, ఆర్ఐలు జనిమీయ, రామకృష్ణ, వేణు, సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.


## మాజీ మంత్రి కేటిఆర్‌ను కలిసిన కోలేటి దామోదర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావును తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్‌కోలేటి దామోదర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొక్కను అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ముఖ్యమంత్రిని కలిసిన మెట్‌పల్లి కాంగ్రెస్ నేతలు

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మెట్‌పల్లికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు సోమవారం హైదరాబాద్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే సిఎంకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు కొమొరెడ్డి లింగారెడ్డి, కంబ సురేష్, పుప్పాల శంకర్, ఎండి అసిఫ్, అనంతరెడ్డి, జైపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్ రెడ్డి**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ పమేలా సత్పతికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోమ వారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటివైపు పయనింపు చేసి, ఘనవిజయాలను సాధించి, సమాజంలో అగ్రగామిగా నిలిచి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ప్రత్యేకంగా కరీంనగర్ జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తున్నదని, ప్రభుత్వం వారు ప్రవేశపెడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడంలో కరీంనగర్ జిల్లా అగ్రస్థానంలో నిలవాలని ఆకాక్షించారు. దేశ ఆర్థిక రంగానికి వెన్నుముకైన రైతులు నూతన సంవత్సరంలో పంటలు బాగా పండాలని, ప్రతి ఒక్కరు ఆర్థికంగా పరిపుష్టి సాధించాలని కోరారు. కరీంనగర్ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కరీంనగర్ జిల్లాకు నేడు రాష్ట్రంలో ప్రత్యేకమైన స్థానం ఏర్పడిందని తెలుపుతూ, గత సంవత్సరాలకు పోల్చుకున్నట్లయితే కరీంనగర్ జిల్లాలో అభివృద్ధి శరవేగంగా సాధిస్తూన్నదని, దీనికి ప్రధాన కారణం కరీంనగర్ ప్రజలు వారు చేసే కృషి, ప్రణాళికలను చక్కగా అమలుపర్చడమేని చెప్పారు. ప్రత్యేకంగా విద్యార్థులకు వివిధ అవగాహన సదస్సులు, సాధికారికత కార్యక్రమాలను నిర్వహించి వారిలో దాగివున్న నైపుణ్యాలను వెలికితీస్తున్నామని, ఉపాధి అవకాశాలను కల్పించడంలో సఫలీకృతం అవుతున్నామని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి విద్యాభివృద్ధికై, సమాజంలో సర్వతోముఖాభివృద్ధికై చేస్తున్న కృషి చాలా ప్రశంసనీయమైనదని తెలుపుతూ భవిష్యత్తులోను మరిన్ని కార్యక్రమాలను చేపట్టి కరీంనగర్ జిల్లాను రాష్ట్రానికే తలమానీకం చేయాలని ఆకాంక్షించారు. అనంతరం డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ చాలా స్పూర్తిదాయకమని, నేటి యువతకు మార్గదర్శకురాలని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. చిన్న వయస్సులోనే యుపిఎస్‌సి పరీక్షలో విజయం సాధించడం చాలా హర్షించదగ్గ విషయమని తెలుపుతూ బాధ్యతలు చెపట్టిన నాటి నుండి వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలుపర్చడమే కాకుండా ప్రజల సమస్యలను పరిష్కరించడం చాలా అభినందనీయమని చెప్పారు. అధికార యంత్రాంగానికి అల్ఫోర్స్ విద్యాసంస్థలు ఎల్లప్పుడు సంపూర్ణంగా సహాయ సహాకారాలు అందిస్తూందని చెప్పారు. విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి దుద్దిళ్లను కలిసి శుభాకాంక్షలు తెలిపిన

# మంత్రి పొన్నం, ఎమ్మెల్యే



**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారిని రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నంప్రబాకర్,మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గార్లు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## రాజన్నను దర్శించుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని సోమవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించగా, పర్యవేక్షకులు అల్లి శంకర్ స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

వార్త
విలేకరులు
కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
జగిత్యాల జిల్లా : గొల్లపల్లి, బీర్‌పూర్, భీమారం
పెద్దపల్లి జిల్లా : ధర్మారం
సిరిసిల్ల జిల్లా : వీర్నపల్లి, బోయినపల్లి
కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్, కరీంనగర్ క్రైం, హుజూరాబాద్ టౌన్, హుజూరాబాద్ రూరల్, సైదాపూర్, గన్నేరువరం
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364